కుష్ఠు & బొల్లి

సకల సపామేహ, చర్మవ్యాధులకు గ్యారంటీ చికిత్స మా ఆయుర్వేదమందు కుష్ఠురోగ నివారిణి. ధనికులకు, పేదలకు మధ్య తరగతి వారికి అనుకూలంగా పుండేటట్లు తయారుచేయబడినవి.

రెడ్డి అండ్ కో.,

(రిజిస్టర్డు) స్థాపితం: 1920.

బ్రాంచి ఆఫీసు:- 3560, కింగ్స్‌వే, సికింద్రాబాదు.

H.O. గోపాలపురం; (వయా) తణుకు తూ. గోదావరి (జిల్లా)

సంపుటము 11, సంచిక 192

Regd H No 45 Estd 1925

గోలకొండపత్రిక

హైద్రాబాదు ఆదివారము 4 - 8 - 1957

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి ఎం.ఎ.

6 పేజీలు 10 నయాపైసలు

ప్రకటన

మా పోషకులకు, శ్రేయోభిలాషులకు ఎక్కువ సౌకర్యంగా ఉండుటకు మా శాఖను హైద్రాబాద్‌లోని సిద్దియంబర్ బజార్‌లో తెరిచినామని తెలుపుటకు సంతోషించుచున్నాము. ఈశాఖలో అన్ని విధములైన గాజుసామాన్లు, గాజుపాత్రలు, కట్లరీ, ఎనామిల్ సామాన్లూ, సైకిళ్లు వాటి విడిభాగాలు, ఎవరెడీ టార్చీలు, బ్యాటరీలు మొదలైనవి దొరుకును. మీ సేవచేయుటకు మేము సర్వదా సంసిద్ధులము.

పోపట్ జమాల్ & సన్స్

మద్రాసు

(సోల్ ఏజంట్లు: బెంగాల్ పోటరీస్)

బష్పవాయుప్రయోగంతో కాల్పు లవసరంలేకుండచేయాలి

రాష్ట్రాలకు కేంద్ర హోంమంత్రిపంత్ సలహా

రాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాద్ శుక్రవారం ఉదయం ఎబ్రహింబాగ్ లైన్సువద్ద ఏంటిఎయిర్ క్రాఫ్ట్ తుపాకి మిలటరీ ప్రదర్శనాన్ని తిలకిస్తున్నదృశ్యం. ఫొటో: "హనగ్రాఫ్"

దేశానికే తీరని లోటు

రాష్ట్రపతి సంతాపం

హైద్రాబాద్, ఆగస్టు 3

రాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాద్ మహాత్మాగాంధీ కుమారుడు శ్రీ దేవదాస్ గాంధీ అస్తమయం దేశానికి తీరని లోటని, వ్యక్తిగతంగా తన కది చాల నష్టదాయకమనీ పేర్కొన్నారు.

రాష్ట్రపతి ఒక ప్రకటన చేస్తూ 1917 లో గాంధీజీతో నాకు తొలిపరిచయం అయిననాటినుండే దేవదాస్ గాంధీ తనకు తెలుసునన్నారు. "నాముందు పెరిగి పైకివచ్చినవారు కాలం పూర్తికాకుండానే అస్తమించడం విచారాన్ని కల్గిస్తుంది. ఆయన గుణగణాలు భారతపత్రికా రచనా రంగంలో అతనిని అగ్రశ్రేణికి తీసుకొని వచ్చినవి. అనేక సంవత్సరాల పాటు ఒక ప్రముఖదిన పత్రికకు మేనేజింగ్ ఎడిటర్‌గా ఉండటమేగాక ఆయన అఖిలభారత పత్రికా సంపాదకుల సంఘానికి అధ్యక్షుడుగాకూడా పనిచేశారు" అని అయన పేర్కొన్నారు.

ప్రభుత్వాదాయాన్ని హెచ్చించడానికి సుందరయ్య సూచనలు

ప్రభుత్వం పెద్ద భూస్వాముల పక్షంవహించి పనిచేస్తున్నదని ఆరోపణ

(మా విలేఖరి)

హైద్రాబాద్, ఆగస్టు 3

దేశంలో జనాభా పెరుగుదలను అరికట్టవలసిన అవసరం చాలా ఉన్నదనీ, లేకుంటే ప్రస్తుతం ఎదురౌతున్న ఆర్థిక

'అయితే పోలీసు కాల్పుల్ని నిషేధించాలని కేరళ ముఖ్యమంత్రి అనలేదు'

ఢిల్లీ కాల్పులపై న్యాయ విచారణ జరపనిర్ణయం

న్యూఢిల్లీ, ఆగస్టు 3

సాధ్యమైనంతపరకూ షష్పవాయువును ప్రయోగించి అసలు కాల్పులవసరం లేకుండా చూడవలసిందని, అంత హానికరంగాని తుపాకుల్ని పోలీసులు ఉపయోగించాలనీ తాను రాష్ట్రాలకు సలహా యిచ్చినట్లు కేంద్ర హోం మంత్రి పండిట్ పంత్ నేడు వెల్లడించారు.

బుధవారంనాడు ఢిల్లీలో సమ్మె చేస్తున్న స్వీపర్లపై జరిగిన పోలీసు కాల్పులపై న్యాయ విచారణ జరిపించడానికి ప్రభుత్వంనిర్ణయించినదనిహోంమంత్రి పండిట్ పంత్ నేడు లోకసభలో ప్రకటించారు.

ఆపోలీసు కాల్పులు భంగీకాలనీలో జరగడం ఒకరు చనిపోవడం పాఠకులకు విదితమే.

ఈ కాల్పులపై న్యాయ విచారణ జరగాలని శ్రీ సాధన గుప్త (కమ్యూనిస్టు) తెచ్చిన వాయిదా తీర్మానంపై జరిగిన చర్చలో అభ్యర్థించ బడింది.

పోలీసులు అక్రమ కాల్పుల పట్ల చర్చ జరపడానికి ఉద్దేశించబడిన ఆ విరామ తీర్మానాన్ని స్పీకర్ శ్రీ అనంతశయనం అయ్యంగార్ అంగీకరించారు.

పోలీసులు చాల ఘోరంగా ప్రవర్తించారని చర్చలోపాల్గొన్న శ్రీమతి సుచేత కృపలానీ మున్నగువారు విమర్శించారు.

పోలీసు దర్యాప్తు నివేదిక

ఢిల్లీ అడిషనల్ జిల్లా మేజిస్ట్రేట్ షఫీక్ హుసేన్ భంగీ కాలనీలో జరిగిన పోలీసు కాల్పుల అంశాన్ని విచారించి అవి సమంజసమని తన నివేదికలో పేర్కొన్నారు. కాల్పులుదిగకుంటే పోలీసులపై స్వీపర్లు దౌర్జన్యం జరపడం మరింత మంది చనిపోడ జరిగి ఉండేదని ఆయనన్నారు.

హోంమంత్రి వివరణ

హోంమంత్రి పండిత్ గోవిందవల్లభ్ పంత్ సమాధాన మిస్తూ ఈ దేశంలోని ప్రతి పౌరుని ప్రాణాన్ని కాపాడాలనే భావం సభలోని ప్రతిపక్షనాయకులు తమకు లేదన్నారు. మానవ జీవిత ప్రాధాన్యతను అందరూ గుర్తించాలి. కాని రాజకీయ దృష్టితో వీటిని చూడరాదు.

తెలంగాణ ప్రస్తావన

పంత్ తెలంగాణలో విప్లవకరంగా కమ్యూనిస్టు సభ్యులు నిరసన తెలిపారు. దీనికీ దానికీ సంబంధమేమిటని శ్రీ డాంగే అడిగారు. తాను ఉపయోగించిన ఆ అహింసక పదజాలం అంత బాగా పనిచేసినట్లు తనకు ముందు తెలియలేదని పంత్ అన్నారు. తెలంగాణ అనేమాట వేలాది విషాద గాథల్ని స్మరింప జేస్తుందన్నారు.

తాను ప్రతిపక్ష సభ్యుల ప్రసంగాలనుండి కూడ ప్రయోజనాన్ని పొందగోరుతున్నానని పంత్ అన్నారు. ప్రజాస్వామ్యంలో ఏపరిస్థితులలోనూ కూడ శాంతియుత పద్ధతుల్ని నిరసన వివాదాల్ని రాయబారాల ద్వారా పరిష్కరించుకోవాలి.

ప్రతిపక్ష సభ్యులు: అందొక భాగం కాల్పులు.

దేశంలో ఎక్కడా కావాలని ప్రభుత్వం కాల్పులు సాగించలేదన్నారు. పోలీసు కాల్పుల వార్తలు తమకు చాల విచారాన్ని కలిగిస్తాయన్నారు. "మనం సమ్మెల్ని గురించి వింటున్నాం సమ్మెలన్నీ ఆర్థిక కారణాలవలనసంభవించినవేనా? ఎక్కడైనా ఏమయినా కలత ఏర్పడితే అందుండి లాభ పడాలనికొన్ని రాజకీయపక్షాలు చూస్తాయి. క్రమశిక్షణ గల పౌరులు తయారయ్యేవరకూ యిబ్బందులు తప్పవు" అని ఆయనన్నారు.

కాల్పులు అవసరమా?

కాల్పులు అవసరమా కాదా అనే విషయంపై తాము రాష్ట్రముఖ్యమంత్రులతో చర్చించినట్లు పంత్ అన్నారు. కేరళ ముఖ్యమంత్రి కూడ తమ అభిప్రాయాల కొన్నిటిని సమర్థించారు. పోలీసుకాల్పుల్ని నిషేధించవచ్చునా అని ప్రశ్నించగా అయితే పోలీసులనేతీసివేయాలన్నారు. అసాంఘిక శక్తుల్ని అదుపులో ఉంచడానికి ప్రభుత్వానికి కొన్ని అధికారాలుండాలని ఆయన గుర్తించారు. మరదేశాన్ని యితర దేశాలతో పోల్చలేము. ఇంగ్లండులోని పరిస్థితులే యిక్కడ ఉంటే అసలు లాఠీ ఎత్తవలసిన అవసరమే ఉండదు.

కాల్పులు అవసరం కలగకుండా, బాష్పవాయు ప్రయోగాన్ని పోలీసులు జరిపేటట్లు చూడాలని తాను రాష్ట్రాలకు సలహా యిచ్చానని పంత్ అన్నారు. రైఫిళ్ళ బదులు అంత హాని చేయనిమస్కెట్లనుఉపయోగించవచ్చు. ఈ విషయమై సహాయపడగల ఏయితర సలహానైనా ఆమోదించగలనని ఆయనన్నారు.

సభ్యులు: మరిఢిల్లీలో బాష్పవాయు ప్రయోగం ఎందుకు జరగలేదు.

పంత్: బహుశా యిబ్బందివస్తుందని భావించి అనుకొనిఉండరు. పోలీసులకు బాష్పవాయువు యివ్వబడలేదేమో.

పే కమిషన్ నియామకానికి కేంద్ర నిర్ణయం

సుప్రీంకోర్టు జడ్జి అధ్యక్షతన కమిషన్ పనిచేయగలదని లోకసభలో వెల్లడి

కొత్తఢిల్లీ, ఆగస్టు 3

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల వేతనములు మరియు ఉద్యోగ పరిస్థితుల విచారణకై భారత ప్రభుత్వం పే కమిషన్‌ను నియమించనున్నదా అనే ప్రశ్నకు సమాధానంగా సుప్రీంకోర్టు జడ్జి శ్రీ బచ్చు జగన్నాథదాసు అధ్యక్షతన ఉండగలదని ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి నేడు లోకసభలో ప్రభుత్వ నిర్ణయాన్ని వెల్లడిస్తూ కమిషన్ యొక్క మిగతా సభ్యుల పేర్లు త్వరలో ప్రకటింపబడగలవని అన్నారు.

ప్రభుత్వం నియమించే కమిషన్ కేంద్రప్రభుత్వ ఉద్యోగుల వేతనవ్యవస్థవారి ఉద్యోగ పరిస్థితుల పరిశీలించి అందు ఎట్టి మార్పులు అవసరమో సంభవమో సిఫారసు చేయగలదు. ఇంకా కేంద్ర ఉద్యోగులకు సౌకర్యాల రూపంలో ఎట్టి ప్రయోజనాల కల్పించాలో ఈ కమిషన్ సిఫారసుచేస్తుంది.

కమిషన్ ఈ అంశాల పరిశీలించడంలో ఉద్యోగుల డిమాండ్లు, వానిని కోరడానికి గల కారణాలు దేశ ఆర్థిక పరిస్థితి, వివిధ అభివృద్ధి ప్రణాళికల అమలుదృష్ట్యా మనకర్తవ్యం, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల వేతనాలు ఇతర ప్రభుత్వ సహాయక సంస్థల ఉద్యోగుల వేతనాలలో గల వ్యత్యాసాల పరిశీలింపగలదు.

లోకసభలో నేడు ఆర్థిక మంత్రి టి. టి. కృష్ణమాచారి పేకమిషన్ నియామకాన్ని గూర్చి ప్రకటనచేస్తూ ఈ విధంగా తెలిపారు:

19 జులై శుక్రవారంనాడే ప్రభుత్వం కేంద్ర ఉద్యోగుల వేతనములు మరియు ఉద్యోగ పరిస్థితుల పరిశీలనకు కమిషన్‌ను ఏర్పాటు చేయ ఉద్దేశిస్తున్నట్లు సూచన యివ్వబడినది. ప్రభుత్వం యిప్పుడు ఈ విషయమై కమిషన్‌ను ఏర్పరచ నిర్ణయించి ఈదిగువ అంశాల పరిశీలింప దలుస్తున్నది.

ప్రభుత్వం నియమించే వేతన స్థానియక కమిషన్ (1) కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల వేతనాలు మరియు ఉద్యోగ పరిస్థితుల నిర్ణయానికి ఏయే సూత్రాల ప్రాతిపదికగా తీసుకొనాలో పరిశీలించుట (2) కేంద్ర ప్రభుత్వపు వివిధ తరగతుల ఉద్యోగుల వేతనములు వారి ఉద్యోగ పరిస్థితుల పరిశీలించి పైన పేర్కొనబడిన పరిస్థితుల దృష్ట్యా ఎట్టి మార్పులు చేయడగునో ఆచరణ సాధ్యమో సిఫారసు చేయుట (3) [illegible] ప్రభుత్వ ఉద్యోగులకు ఇతర సౌకర్యాల రూపంలో కల్గింపదగిన ప్రయోజనములు సూచించుట చేయగలదు.

కమిషన్ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల డిమాండ్లను వానికిగల కారణముల పరిశీలింపగలదు. ఇంకా దీనితో పాటు దేశమందు అమలు జరుపబడుచున్న వివిధ అభివృద్ధి ప్రాజెక్టులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ప్రభుత్వ సహాయాన్ని పొందుతున్న సంస్థల ఉద్యోగుల వేతనాలలో గల వ్యత్యాసం ఉద్యోగ పరిస్థితులను దృష్టిలోకి తీసుకొనగలదు.

సమ్మె, పరిస్థితులను ఎదుర్కొన విస్తృతాధికారాలకై బిల్లు ప్రతిపాదన

పి అండ్ టి సమ్మె బెదిరింపు దృష్ట్యా లోకసభలో పండిత్ పంత్‌చే

న్యూఢిల్లీ, ఆగస్టు 3

కొన్ని ప్రభుత్వ అత్యవసర సర్వీసులుగా ప్రకటించి వానిలో సమ్మెలను నిషేధించుటకును, అట్టి సమ్మెలను అక్రమమైనట్టివిగా ప్రకటించుటకును ప్రభుత్వమునకు అధికారమిచ్చే బిల్లును నేడు లోకసభలో కేంద్ర హోం మంత్రి పంత్ ప్రవేశపెట్టారు.

174 ఓట్లు అనుకూలంగాను, 47 ఓట్లు వ్యతిరేకతతోను ప్రవేశపెట్టబడిన ఈబిల్లుఅత్యవసరచర్యమాత్రమే. ఇది 1958 డిసెంబర్ వరకు అమలులో ఉండగలదు.

ఈ బిల్లు అవసర సర్వీసులుగా ప్రకటింప ఉద్దేశిస్తున్న ప్రభుత్వ రీస్వ్యసులు (1) ఏదైనాపోస్టల్, టెలిగ్రాఫ్ లేక టెలిఫోన్ సర్వీసులు (2) ఏదైనా రైల్వే సర్వీసు లేక ఇతర ట్రాన్సుపోర్టు సర్వీసు (3) విమానాశ్రయములు లేక విమానముల నిర్వహణకు సంబంధించిన సర్వీసు (4)ఏదైనారేవులో సామానుల దింపుట నిల్వచేయుట రవాణా చేయుటకు సంబంధించిన సర్వీసు (5) మింట్ లేక సెక్యూరిటీ ప్రెస్‌లోని ఏ సర్వీసు అయినా (6) మందుగుండు సామగ్రి మరియు ఆయుధాల ఉత్పత్తి, నిల్వచేయుట: పంపకము లేకఇతర సైనిక స్టోర్సు మరియు సామగ్రికి చెందిన సర్వీసు [illegible] భారత ప్రభుత్వము ప్రజా జనబాహుళ్య దృష్ట్యా అవసరమని [illegible] అధికారులు అధికము చేయగల [illegible] అధికార గజెటులో [illegible] ఏ ఇతర సర్వీసు ఈ చట్టం [illegible] అనుసరించి అవసర సర్వీసుగా పరిగణింప నగును.

సమ్మె అక్రమమని ప్రకటించు ఏ ఉత్తర్వయినా ఆరు నెలలవరకు అమలులో ఉండగలదు. ప్రభుత్వము అవసరమని భావించిన దానిని మరో ఆరు నెలలవరకు పొడిగింప నగును. ప్రభుత్వం అక్రమమని ప్రకటించే ఏ సమ్మెలోనయినా చేరువ్యక్తికి లేక ప్రోత్సహించు ప్రజలను ఆసమ్మెలో చేరుటకు పురిగొల్పువారికి జరిమానా విధించు హక్కుగూడా ఈ బిల్లు ఇస్తున్నది.

ఇట్టి అక్రమ సమ్మెలో చేరువ్యక్తికి ఆరు నెలల పైదుగాని లేక రు. 200 జరిమానగాని విధింపబడవచ్చును. ఇట్టి సమ్మెలో చేరుటకుప్రోత్సహించువారికి ఈ బిల్లును అనుసరించి ఒక సంవత్సరం పైలుశిక్ష లేక రు. వెయ్యి వరకు జరిమానా విధింపబడుతున్నది. ఇట్టి సమ్మెలకు ఆర్థికంగా సహాయమిచ్చువారుగూడ శిక్షార్హులు.

ఈ బిల్లు ఉద్దేశము మరియు కారణాలలో పి అండ్ టి ఉద్యోగుల ఫెడరేషన్ మరియు కేంద్ర ప్రభుత్వపు మరికొన్ని సంస్థలు ఆగస్టు 8వ తేదీ మధ్య రాత్రినుండి సమ్మె చేయుటకు నిర్ణయించినవని వీరి డిమాండ్లపరిశీలించుటకు కేంద్ర ప్రభుత్వం పేతన నిర్ణాయక కమిషన్ స్థాపనకు అంగీకరించినదని దీనిపై గూడా ఈ సంస్థలు సమ్మె చేయుటకే నిర్ణయించిన ప్రభుత్వం అందువల్ల ఏర్పడు అత్యవసర పరిస్థితుల ఎదుర్కొని ప్రజలకు అవసర సర్వీసుల పరిపోషించుటకుగాను ఈ బిల్లు అవసరమైనదని తెల్పబడినది.

ప్రభుత్వంచే బియ్యం కొనుగోలు

5 లక్షలు కేటాయించబడినట్లు తిమ్మారెడ్డి

హైద్రాబాద్, ఆగస్టు 3

రాష్ట్రంలోని మిల్లర్లనుండి అదనపు బియ్యం నిల్వల్ని కొనడానికి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం రు. 5 లక్షల్ని కేటాయించినదని వ్యవసాయమంత్రి శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి నేడు సెక్రటేరియట్ ఆవరణలో నైవ్వేపనిహారల సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు.

సరసధరలో తిండిగింజల్ని సరఫరా చేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడానికై 8 మైళ్ళదూరం నడచి లాలగూడ వర్క్‌షాపులనుండి 2 వేల మంది పనివారలు అక్కడికి వచ్చారు. వారు ధరల పెరుగుదలకు నిరసనగా నినాదాలు చేస్తుండగా వ్యవసాయ మంత్రి బయటికివచ్చి వారి నుద్దేశించి ప్రసంగించారు.

గాంధీజీ కుమారుడు దేవదాస్ గాంధీ మృతి

గుండెపోటు కారణంగా బొంబాయిలో

బొంబాయి, ఆగస్టు 3

మహాత్మాగాంధి కుమారుడు దేవదాస్‌గాంధి నేటి ఉదయం వేకువ జామున ఇక్కడ హృదయ చలనం ఆగిపోవుట వల్ల మరణించారు.

దేవదాస్ గాంధి నిన్న సాయంత్రం ఒక కార్యక్రమంలో పాల్గొనడానికి వెళ్ళబోవు చుండగా గుండెపోటు ప్రారంభమైనది. అదే మృత్యువుగా పరిణమించి నాటి వేకువజామున మృతినొందారు. వీరి భౌతిక కాయానికి నేటి మధ్యాహ్నం సోనాపూర్ శ్మశాన వాటికలో అంత్యక్రియలు చేయ బడగలవు.

వీరి మరణ సమయంలో భార్య మరియు చిన్న కుమారుడు వీరివద్ద కలరు. కలకత్తాలోగల వీరి కూతురుకు రమ్మని కబురు పంపనైనది. వీరి పెద్ద కుమారుడు న్యూయార్క్‌లో ఉన్నాడు. ఆతనికి గూడా వర్తమానం పంపబడినది.

దేవదాస్ గాంధి మామఅగు సి. రాజగోపాలాచారి నేటి ఉదయం అంత్యక్రియలలో పాల్గొనడానికి బొంబాయి కి ప్రయాణమైనారు. ప్రముఖ కాంగ్రెస్ నాయకులు పారిశ్రామిక వేత్తలు జి. డి. బిర్లా బాబూభాయ్ చినాయ్ దేవదాస్ గాంధి ఇంటికివెళ్లి వారి కుటుంబానికి తమ సానుభూతి అందచేశారు.

బొంబాయి ముఖ్యమంత్రి చవన్ గూడా దేవదాస్ గాంధి ఇంటికి వెళ్ళి పరామర్శించి వచ్చారు.

హైద్రాబాద్, ఆగస్టు 3

ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్ శ్రీ భీంసేన్ సాచార్ నేడు రాజభవన్‌లో ఆర్థిక మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి, విద్యామంత్రి శ్రీ బులుసుప్రభాకర పట్టాభి రామారావు, చీఫ్ సెక్రటరీ శ్రీ ఎం. పి. పాయ్‌లను కలుసుకొని మాట్లాడారు, గవర్నర్ మరియు శ్రీమతి లలితా సాచార్ శ్రీమతి పద్మానంద్ లంబాను కలుసుకొని మాట్లాడారు,

గోల్కొండ కోటవద్ద 'మాక్' సమరం

రాష్ట్రపతి సమక్షంలో రెండు ఆర్టిలరీ యూనిట్ల మధ్య

హైద్రాబాద్, ఆగస్టు 3

నేడు గోలకొండ కోట వెనుక రెండు ఆర్టిలరీ యూనిట్ల మధ్య జరిగిన "మాక్" సమరాన్ని 90 నిమిషాలపాటు రాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాద్ నేడు తిలకించారు.

ఆర్టిలరీ సమయం ఏమిటో భారత సైన్యాధిపతికి చూపడానికి ఆర్టిలరీ ఫైర్ రెస్క్యూస్కాడ్స్ తదితర అంశాలన్నీ నిర్వహించబడ్డాయి.

ఉన్ని పారిశ్రామిక సహకార సంఘ వార్షికోత్సవం

(స్వ. వి.)

వరంగల్, ఆగస్టు 3

వరంగల్లు ఉన్ని పారిశ్రామిక సహకార సంఘ వార్షిక సమావేశము గత ఆదివారం సాయంత్రం శ్రీ సిద్దం శెట్టి రామనాథంగారి మిల్లు ఆవరణలో జరిగినది.

ఈ సమావేశంలో మాట్లాడుతూ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ టి. హయగ్రీవాచారిగారు ఉన్ని పరిశ్రమ అభివృద్ధికి, భారత ప్రభుత్వం ఖాదీ మరియు హ్యాండ్‌లూమ్ బోర్డువలెనే ఉన్నిబోర్డును నిర్మించటం అవసరమని అన్నారు. ఉన్ని పారిశ్రామికులకు తగిన శిక్షణ ఇచ్చుటకు కొన్ని శిక్షణ కేంద్రాలను కూడా తెరవడం అవసరమని సూచించారు.

లోక సభలో ఉద్రిక్త వాతావరణం

అవసర సర్వీసుల బిల్లు ప్రతిపాదనసందర్భంలో ప్రతిపక్ష సభ్యుల వాకౌట్

న్యూఢిల్లీ, ఆగస్టు 3

హోం మంత్రి పండిట్ పంత్ నేడు లోక సభలో "అవసర సర్వీసుల నిర్వహణ బిల్లు"ను ప్రతిపాదించగోరిన సందర్భంలో ఒక గంటసేపు ఉద్రిక్త వాతావరణం తలెత్తినది.

ప్రతిపక్షం ముందు ఆ బిల్లును వత్తిరేకించినది, చివరకు ప్రయోజనం లేక బిల్లుపై చర్చ సోమవారం ఏర్పాటు చేయడానికి నిరసనగా వాకౌట్ చేసింది.

ఈబిల్లు రాజ్యాంగంలోని మూలహక్కులకేవిరుద్ధమని వౌషేర్ భరూచ (స్వ). టి.సి.ఎఫ్. మీనన్ (కమ్యూ) పాయింట్ ఆఫ్ ఆర్డర్లను లేవదీశారు. సమ్మె చేసే హక్కు మూలహక్కు కాదనీ, ప్రతిపాదిత సమ్మె వలన నష్టం కలుగగల కొన్ని ముఖ్యమైన సర్వీసుల నిర్వహణకు ఈ బిల్లు అవసరమనీ న్యాయమంత్రి శ్రీ ఎ. కే. సేన్ పేర్కొన్నారు.

చాల తీవ్ర వాదోపవాదాల అనంతరం హోంమంత్రి ఈ బిల్లును ప్రతిపాదించడానికి సభ అంగీకరించినది. ఈ విషయమై ఓటింగ్ తీసుకోగా అనుకూలంగా 174, వ్యతిరేకంగా 47 ఓట్లు వచ్చినవి. (బిల్లు వివరాలు వేరుగా యివ్వబడినవి)

సమస్యలు సులభంగాపరిష్కారం కావనీ ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు.

ఆంధ్రప్రదేశ్ శాసన సభలోని ప్రతిపక్ష నాయకుడూఅయిన శ్రీపుచ్చల పల్లి సుందరయ్య నేడు ఎం.ఎల్.ఏ. క్వార్టర్స్‌లో ప్రతికాప్రతినిధులతో ముచ్చటిస్తూ అన్నారు.

మన దేశంవలెనే అధిక జనాభా సమస్యతో బాధపడుతున్న చైనాలో కూడా ప్రభుత్వం జనాభా పెరుగుదలను అరికట్టడానికి తగు చర్యల్ని గైకొంటున్నదని ఆయనన్నారు.

రాజకీయ బాధితులకు భూములు

"రాజకీయ బాధితులనబడే వారికి" భూములిస్తూ పార్టీ ప్రయోజనాల్ని చూచుకొంటున్నదని ఆయన ప్రభుత్వాన్ని విమర్శించారు. వారిలోచాల మందికి అసలు భూములివ్వవలసిన ఆవశ్యకత లేదన్నారు. ఈవిధంగా 'కలవారికే' భూములివ్వడంవలన భూములులేని బీదవారికి అవి లభించే ఉపకాశం పోయిందని ఆయనన్నారు.

(6 వ పేజీ చూడుడు)

వరంగల్ పురపాలక సంఘం

వరంగల్, ఆగస్టు 3

వరంగల్ పురపాలక సంఘ ఉపాధ్యక్షులుగా శ్రీ ఆరెల్ల బుచ్చయ్యగారు ఎన్నుకొనబడినారు.

చౌక డిపోలను తెరవడానికి తమ నిల్వలనుండి తగినంత ధాన్యాన్ని విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరుతున్నదని ఆయన అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ మిగులు రాష్ట్రంగాన ఆఅవసరం లేదనికేంద్రం భావిస్తున్నది.

కాని పారిశ్రామిక కార్మికులు, తక్కువ జీతాలవారికి ఈ విషయమై యిబ్బందిగా ఉంది. దీనికి పరిష్కారం ప్రభుత్వం రైతులనుండి తిండి గింజల్ని కొని బీదప్రజలకు విక్రయించడం

అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనము

ముకరంజాహిరోడ్ హైదరాబాద్ (ద)

ఎగ్జిబిషన్ గ్రౌండ్సులో ఉన్న పశువులమేయు స్థలము గురువారము (8-8-1957) నాడు సాయం 5-30 గంటలకు హైదరాబాద్ (ద) ముకరంజాహిరోడ్‌లో ఉన్న ఎగ్జిబిషన్ గ్రౌండ్సుయందు వేలం వేయబడును. పాట పెట్టదలచినవారు ఎగ్జిబిషన్ కార్యాలయము నుండి వివరములు పొందగలరు.

దేశంలోని కొండప్రజల సంక్షేమం

ప్రత్యేక సంఘాన్ని నెలకొల్పాలని రాష్ట్రపతికి మెమొరాండం సమర్పణ

హైద్రాబాద్, ఆగస్టు 3

ఆంధ్ర ప్రదేశ్ ఆదిమజాతి సంఘం [illegible] రాష్ట్రపతి [illegible] ప్రసాద్‌ను కలసి దేశంలోగల ఆరువందల కొండజాతి ప్రజల ఆచారాలు, భాష, సాంఘిక న్యాయాల పరిశీలించి వారి ప్రయోజనాల రక్షణకు తగు సలహాల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఇచ్చుటకై సైంటిస్టులు, పరిపాలకులు, సంఘ సంస్కర్తలతో కూడిన ఒక కేంద్ర సంఘాన్ని నియమింపవలసినదిగా కోరినది. కొండజాతుల ప్రయోజనాల రక్షణకై కేంద్రంలోనూ రాష్ట్రాలలోను ప్రత్యేక మంత్రిత్వాల నెలకొల్పాలని కోరబడినది.

ఈ ప్రతినిధివర్గం కొండజాతుల సంక్షేమానికి ప్రభుత్వం ఎక్కువ మొత్తాల కేటాయించాలని కోరుతూ రాష్ట్రపతికి ఒక మెమొరాండాన్ని సమర్పించినది.

రాష్ట్రపతి ఈ ప్రతినిధివర్గం తెలిపిన అంశాల సావధానంగా విన్నారు.

అంతర్ విశ్వ విద్యాలయ యువజనోత్సవాలు

ఢిల్లీలో నవంబరు1నుండి 10వరకు

హైద్రాబాద్, ఆగస్టు 3

ఈ నెల తుదివారంలో నిజాం కళాశాలలో రెండవ అంతర్ విశ్వవిద్యాలయ యువజనోత్సవానికి ఉస్మానియా విశ్వవిద్యాలయ జట్టును ఎన్నుకొనుటకు సెలక్షన్‌లు జరుగుతవి. యీ అంతర్ విశ్వవిద్యాలయ యువజనోత్సవాలు ఢిల్లీలో నవంబరు 1 నుండి 10 వరకు జరుగుతవి.

ఉస్మానియా యూనివర్సిటీ పొలిటికల్ సైన్సు డిపార్టుమెంటు హెడ్ పి. రాజగోపాల్ ఆధ్వర్యంలో ఉస్మానియా టీమ్ ఎన్నికకై అవసరమగు ఏర్పాట్లు చేయ వైస్ ఛాన్సలర్ ఒక కమిటీని ఏర్పాటుచేశారు.

అంతర్ విశ్వవిద్యాలయ యువజనోత్సవాన్ని భారతప్రభుత్వ విద్యా సంప్రదాయం వారు ప్రతిఏటా జరుపుచున్నారు. ఇప్పుడు జరిగేది నాల్గవది.

ఉస్మానియా జట్టు ఎన్నికకై ఏకాంకిక, సామూహిక గానం, నృత్యం, శాస్త్రీయనృత్యం, హిందీలో వక్తృత్వం కళలు, చేతిపనులు, పెయింటింగ్, ఫోటోగ్రఫీలలో పోటీలుజరుగు

గోవాలో అరెస్టు

సికింద్రాబాద్, ఆగస్టు 3

గోవాకు చెందిన దామన్ నివాసి జబ్రాహిమ్. గతవారం పోలీసులచే ఇతను కొందరు జేబుదొంగల వెంట తిరుగుచుండగా అరెస్టు చేయబడినాడు. ఇతనివద్ద ఒక బంగారు రిస్టువాచి పట్టుబడినది. మెజిస్ట్రేటుముందు హాజరు పెట్టబడినాడు.

విజ్ఞప్తి

మిత్రులారా!

ఆంధ్రయూనివర్సిటీ నుండి మరియు ఇతర కళాశాలల నుండి నేను ఈ క్రింద నుదాహరించిన సర్టిఫికేట్లను పొందియున్నాను. కాని 21-7-57 సోమవారం తేదీన సదరు సర్టిఫికేట్లు మరియు ఇతర దస్తావేజులుయున్న కవరు నా హోల్డాలులో పెట్టి హైద్రాబాద్ వస్తిని. 1-8-57 వుదయం చూచుకొగా అట్టి సర్టిఫికేట్లుయున్న కవరు దొరకలేదు. నేను ఆగిన అన్ని ప్రదేశములు మాచి నిరాశజెందితిని. కావున అట్టి సర్టిఫికేట్లు ఎవరికైనా (నాపేర వున్నవి) దొరికినట్లైన యీ దిగువ యడ్రసుకు పంపగోరుతాను. బహుమతి ఇవ్వబడును. కాని ఈ సర్టిఫికేట్లను ఎవరైనా తమ స్వంత ప్రయోజనమునకు ఉపయోగించినయెడల అట్టివారు క్రమశిక్షణచర్యకు బాధ్యులగుదురు.

సర్టిఫికేట్లు, యితర దస్తావేజులు

(1) B. A. ఆంధ్రయూనివర్సిటి. (2) B. Ed. ఆంధ్రయూనివర్సిటి. (3) రిఫిబింగు సర్టిఫికేటు గవర్నమెంటు ట్రెయినింగు కాలేజి (4) I. C. సర్టిఫికేటు. (5) C.C సర్టిఫికేటు గవర్నమెంటు ఆర్ట్సు కాలేజి రాజమండ్రి. (6) ములీక్ ఖమ్మం సర్టిఫికెట్లు. (7) రెండు పాలిమిలిటరి సర్టిఫికేట్లు. (8) పవర్ ఆఫ్ అటర్నీదస్తావేజు. (9) ఎంప్లాయిమెంటు ఎక్సుచేంజి కార్డు. (10) యింకను కొన్ని పుస్తకములు మరియు ఇతర వ్యవహార పత్రములుయున్నవి.

ఇట్లు

దుగ్గాబత్తి కృష్ణమూర్తి

B. A. B. F. D.

పాపకొల్లు గ్రామం

P. O పాలాకోల్‌నగర్,

ఖమ్మంజిల్లా.

హేవళంబి సం॥ శ్రావణ శు॥ నవమి
ప. 11-31 విశా. ఉ. 6-2
ఉ. వ. 10-8 మొ: 11-46 వరకు.
శాలివాహన శకం: (13-5-1879)
1957ఆగస్టు 4 ఆదివారము.

హేవళంబి సం॥ శ్రావ॥ శు॥ దశమి
ప. 11-40 అమా. ఉ. 6-45
ప. వ. 12-38 మొ: 2-19 వరకు.
బాలవనవరాత్రారంభం
దధివర్ధ వ్రతారంభం
శాలివాహన శకం: (14-5-1879)
1957 ఆగస్టు 5 సోమవారము.

ఆలోచించండి!

మన స్థితి ఎంత హీనంగా వున్నదో గమనించారా? సినిమాలో చాల చెడు గైన అంశములు వస్తున్నవని అందరికీ తెలుసును. అందరూ నిందిస్తారు. కాని దానిని ఆపే శక్తి ఎవ్వరికీలేదు. ఇట్టివిషయాలపై ఆలోచించేదెవరు? ఆలోచించిలోకులకుతెలిపే దెవరు? దీనిని జేయగలవారు పరివ్రాజకులే. జ్ఞాననిష్ఠగల సంచార ప్రచారకులు. ఒక్క సినిమాలో చెడుగే కాదు, జీవనములో ధర్మమును ప్రవేశపెట్టి చేయవలసినపనులనేకంగలవు. నా యీ ఉద్యమములో నిగూఢమైవుండే విషయం అదే.

—వినోబా.

గోలకొండ పత్రిక

ఫోన్. నెం. 3280

1957 ఆగస్టు 4

ఆదివారం

ఉత్తమ గ్రంథాలు

జాతీయ పుస్తక ట్రస్టు ప్రారంభోత్సవము యీ నెల ఒకటవ తేదినాడు క్రొత్తఢిల్లీలో భారత ఉపరాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్‌గారు గావించినారు. ఇప్పటివరకు భారత ప్రభుత్వము సాహిత్య ఎకాడమీ, సంగీత నాటక ఎకాడమీ, లలిత కళల ఎకాడమీ అను మూడు సంస్థలను స్థాపించినది. ఈ వరుసలో జాతీయపుస్తక ట్రస్టు నాలుగవది. ఈ విధముగా డా॥ రాధాకృష్ణన్‌గారు సూచించిన దేశములోని సాంస్కృతిక పునరుజ్జీవనమును గుర్తించి అందుకు దోహదము గావించుచున్న భారత ప్రభుత్వమును అభినందించవలసియున్నది.

ఈ సంస్థకు అధ్యక్షుడుగా శ్రీ చింతామణి దేశముఖ్‌గారు నియమింపబడినారు. ఈ నియామకము సర్వవిధాల సరియైనదని నిస్సందేహముగా చెప్పవచ్చును. ఉత్తమ గ్రంథాలను సరసమైన ధరలకు లభింపజేయుట ఈ సంస్థయొక్క ఆశయము. ఈ ఆశయమునుగూర్చి ప్రస్తావించుచు ప్రజలలో గ్రంథ పఠనాసక్తి వ్యాపింపజేయుటకై యీ సంస్థ కృషి చేయగలదని తెలిపియున్నారు. సరియైన పుస్తకాలను యెన్నుకొని వానిని చౌక ధరలకు అందజేయుటపైన యీ సంస్థ కృషియొక్క విజయము ఆధారపడి యున్నదని శ్రీ దేశముఖ్‌గారు వివరించియున్నారు. ఈ వివరణ జాతీయ పుస్తక ట్రస్టుకోరకేగాక దేశములోని అన్ని పుస్తక సంస్థలకు ఆదర్శప్రాయమైనది.

డా॥ రాధాకృష్ణన్‌గారు పుస్తక ట్రస్టు ఆదర్శాలను గూర్చి చేసిన ప్రసంగము యీ సంస్థయొక్క కర్తవ్యమును స్పష్టకరించినది. మానసిక వికాసము, ఆత్మోన్నతి సారస్వతము యొక్క ముఖ్య ఆశయములని వారు వివరించి ప్రాచీన వాఙ్మయము మరియు ఉత్తమ సారస్వతము ప్రకటించవలసిన ఆవశ్యకతను ఉద్ఘాటించియున్నారు. ఈనాడు మన దేశములోని పుస్తక ప్రకటన సంస్థలను మరియు పుస్తక విక్రయశాలలను పరిశీలించినపుడు మనము యెంత వెనుకబడి యున్నామో స్పష్టముకాగలదు. మన రాష్ట్రము నందలి పుస్తక విక్రయశాలలలో ప్రాచీన వాఙ్మయము చాల తక్కువగా కన్పడుచున్నది. డిటెక్టివ్ నవలలు మరియు సెక్స్ గ్రంథాలు యీ నాడు ప్రజాసామాన్యమునకు విరివిగా అందజేయబడుచున్న వాఙ్మయము. ప్రాచీన సాహిత్యమునకు సంబంధించిన ఉత్తమ గ్రంథాలు దొరకుట చాల కష్టమైపోయినది. పుస్తక ప్రకాశకులు, పుస్తక విక్రేతలు పాఠ్య పుస్తకాల ప్రకటన మరియు విక్రయముమీదనే తమ శ్రద్ధనంతయు కేంద్రీకరించుచున్నారు. ఉత్తమ అభిరుచిని కలుగజేయగల పుస్తకాలు చాల తక్కువగా కనపడుచుండుటవలన సత్‌గ్రంథ పఠనాసక్తిలో మనమెంతయో వెనుకపడి యున్నామని స్పష్టమగుచున్నది. ఈ పరిస్థితిని నివారించవలసిన ఆవశ్యకత కలదు.

ఈ సందర్భమున ప్రసంగించిన శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ వాస్తవిక దృక్పథముతో ఉపయుక్తమైన సూచనలు గావించిరి. రచయితలకు సహకారము గావించుట యీ సంస్థ ముఖ్య విధియై యుండగలదని శ్రీ నెహ్రూ తెలిపియున్నారు. మన దేశములో పుస్తకాలు చదువువారి సంఖ్య చాల తక్కువ; పుస్తకాల ధరలు యెక్కువ; గ్రంథకర్తలకు లభించు ప్రతిఫలముఅతిస్వల్పము. విదేశాలలో గ్రంథ రచన ఒక వృత్తి. మన దేశములో అటువంటి పరిస్థితిలేదు. పుస్తకాల మీద తగినంతడబ్బు సంపాదించు గ్రంథకర్తలు చాల తక్కువ. ఈ విషయాల నన్నింటినిగూర్చి శ్రీ నెహ్రూ ప్రస్తావించి ఉత్తమమైన, ఉపయుక్తమైన సూచనలు గావించియున్నారు. జాతీయ పుస్తక ట్రస్టుయొక్క కృషి సక్రమముగా, విజయవంతముగా జరుగగలదనియు, దేశములో గ్రంథ పఠనాసక్తి మరియు ఉత్తమమైన అభిరుచి కలుగజేయ బడగలదనియు ఆశించుచున్నాము. భారతదేశ సమైక్యతకు దోహదముగావించగల ఉత్తమ వాఙ్మయము అన్ని భాషలయందును బహుళముగా ప్రకటిత మగుటకు జాతీయ పుస్తకట్రస్టు కృషి గావించగలదని ఆశించుచున్నాము.

జూదరుల అరెస్టు

బెలాపూరాలో

హైద్రాబాద్, ఆగస్టు 3

బెలాపూరాలో జూద నిరోధక చట్టాన్ని అనుసరించి చార్‌మినార్ పోలీసు ఫజి యొద్దీన్ బేగ్ అనునతన్ని మరి నలుగురిని అరెస్టుచేసింది.

పోలీసు అసిస్టెంటు కమిషనర్ కృష్ణకుమార్ ఆధ్వర్యంలో యీతని గృహముపై దాడిచేయబడినది. ఫజి యొద్దీన్ మిగతావారు డబ్బు ఆట ఆడుతుండగా పట్టుకోబడినారు. 80 రూపాయలు పట్టుబడినవి. అరెస్టుచేయబడిన వారంతా బెయిలుపై విడుదల చేయబడినారు.

పి. డబ్ల్యు. డి. పనివారలకు పెంచబడిన కరువుభత్యం

ఆపివేస్తూ ప్రభుత్వంచేసిన ఉత్తర్వుపై విమర్శ

హైద్రాబాద్, ఆగస్టు 3

ఆంధ్ర ప్రదేశ్ హైవేస్ ఎంప్లాయీస్ యూనియన్ హైద్రాబాద్ శాఖ అధ్యక్షులు కె. ఎల్. మహేంద్ర పత్రికా విలేకరులతో మాట్లాడుతూ పి. డబ్ల్యు. డి. పనివారలకు పెంచబడిన కరువుభత్యమును రద్దుచేస్తూ ప్రభుత్వం ఉత్తర్వు చేసినదని ఈ పనివారలు సమ్మెచేసినప్పుడు పి. డబ్ల్యు. డి. మంత్రి రోడ్ వర్కర్లకు హెచ్చింపబడిన ఈ కరువు భత్యము ఇవ్వబడగలదని హామీఇచ్చి ఉండెనని తెలుపుచున్నారు. వీరి ప్రకటనలో ఇంకా ఇలా కలదు:-

కొన్ని నెలలవరకు హెచ్చింపబడిన కరువుభత్యమును రోడ్డు వర్కర్లకు ఇచ్చి ఇప్పుడు పి. డబ్ల్యు. డి. రోడ్ వర్కర్లు ప్రభుత్వ ఉద్యోగుల క్రిందికి వస్తారా రారా? అని విచారణ చేయబూనుట ప్రభుత్వమునకు భావ్యం కానేరదు. ఈ పనివారలకు హెచ్చింపబడిన కరువుభత్యమును తీసివేయుట అన్యాయము, అసమంజసమూను. అందువల్ల ప్రభుత్వం ఇట్టి చర్య తీసుకొనకుండా ఉండవలెనని ప్రార్థన.

చస్‌టోర్నమెంటు

స్విస్ సిస్టములో ఈ నెల 12 నుండి 20 వరకు

హైద్రాబాదు, ఆగస్టు 3

ఈ నెల 12 నుండి 20 వరకు స్విస్ పద్ధతిపై చస్‌టోర్నమెంటు హైద్రాబాద్‌లో జరుగుతుంది.

గెలచినవారికి రు. 50 రు. 30 రు. 20 రు. 15 బహుమతులు యివ్వబడగలవు. ఆగస్టు 9వతేదీ సాయంత్రం 4 గంటలవరకు కార్యదర్శికి ఎంట్రెన్సుఫీజు 10 రూపాయలు చాఖల్ చేయాలి. వివరములకు బాపిరాజు టోర్నమెంటు కార్యదర్శి సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ హైదరాబాదుతో సంప్రదించవలెను.

మోసంచేసిన నేరంపై

అభియోగాలు

హైద్రాబాదు, ఆగస్టు 3

జంటనగరాలలోని పలువురు వ్యక్తులను సంస్థలను మోసం చేసినట్లు చెప్పబడే టి. విలియమ్ [illegible] కోర్టులలో తేబడిన అభియోగాలు ఇతనిని ఒకకోర్టుకు తేవలెనని [illegible] పెట్టుకొన్నదరఖాస్తును హైదరాబాదు జిల్లా మెజిస్ట్రేటు నిరాకరించాడు.

పి. అండ్ టి. సమ్మెలో జయప్రకాశ్ జోక్యం

విరమణకు దారితీయగలదని

గుజరాత్ పి ఎస్. పి. చైర్‌మన్ సూచన

సూరత్, ఆగస్టు 3

గుజరాత్ పి. ఎస్. పి. చైర్‌మన్, పి. ఎస్. పి. కేంద్ర కార్యవర్గ సభ్యుడు అగు ఈశ్వర్‌లాల్ చోటుభాయ్ ప్రభుత్వం పి. అండ్ టి. పనివారల సమ్మెగూర్చి జయప్రకాశ్ నారాయణ సుహృద్భావాన్ని వినియోగించుకొనుట తగునని సూచిస్తున్నారు.

పెక్కు సంవత్సరాలనుండి పి. అండ్ టి. ఉద్యోగుల ఫెడరేషన్‌తో జయప్రకాశ్ నారాయణకు సంబంధం కలదు వారి సమస్యల వీరు బాగా ఎరుగుదురు. పూర్వం జయప్రకాశ్ నారాయణ కృషివల్లనే రైల్వే పనివారల సమ్మె తప్పించబడినది. కావున ప్రధాని నెహ్రూ మరియు భారతప్రభుత్వం జయప్రకాశ్ నారాయణ ఈ విషయమై జోక్యం కలిగించుకొనడాన్ని అంగీకరించాలి అని వీరు కోరుతున్నారు.

ప్రస్తుతం జయప్రకాశ్ నారాయణ భూదాన ఉద్యమంలో నిమగ్నమై ఉన్నా సమ్మెవల్ల ప్రజల సాధారణ ప్రయోజనాలకు భంగం వాటిల్లడం సహింపరు. శ్రీనారాయణ ఈ విషయమై ఎట్టి అభిప్రాయాన్ని కలిగి ఉన్నారో చూడాలి.

రైతులనుండి తకావీ వసూళ్లు

పంటల కోతలయ్యేవరకు

ప్రభుత్వం ఆగాలని విజ్ఞప్తి

హైద్రాబాద్, ఆగస్టు 3

ఆంధ్రప్రదేశ్ ప్రజాసోషలిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి జి. వి. కొండయ్య పంటలకోతలు పూర్తి అయ్యేవరకు రైతులనుండి తకావీల వసూలు ఆపు చేయాలని నేడు రాష్ట్రప్రభుత్వానికి అపీల్ చేశారు. జనరల్ ఎన్నికల సమయంలో కొంతకాలం తకావీల వసూలు ఆపబడి ఉండెను. ఇప్పుడు తకావీ అప్పుల వసూలుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసినది.

వ్యవసాయపుపనులు ఇప్పుడే ఆరంభమైనవని కొత్తపంటలు చేతికొచ్చేవరకు తాము తీసుకొన్న అప్పుల తిరిగి చెల్లించుటకు రైతులకు సాధ్యపడదని వీరన్నారు.

ఈత పోటీలు

ప్రదేశ్ స్విమ్మింగ్ అసోసియేషన్ తరఫున

హైద్రాబాద్, ఆగస్టు 3

ప్రదేశ్ స్విమ్మింగ్ అసోసియేషన్ తరఫున ఆగస్టు 14వ తేదీన "మిస్టర్ సెంటినరీ" ఈతపోటీలు ప్రారంభం కాగలవు. ఈపోటీలలో అంతాపాల్గొనవచ్చును. జూనియర్ సెక్షన్ ఏమీ లేదు. 33.66 మరియు 100 మీటర్ల ఫ్రీస్టైల్ మరియు 33 మీటర్ల బటర్‌ఫ్లై మరియు బ్రెస్టు స్ట్రోక్ ఈతలలో ఎక్కువపాయింట్లు ఆర్జించ గలిగిన వారు మిస్టర్ సెంటినరీగా ప్రకటింపబడగలరు.

అయిదుగురు అంతకన్నా ఎక్కువ మహిళలు ఈ పోటీలలో పాల్గొనదలచినచో వారికై ప్రత్యేక ఏర్పాటు చేయబడగలదు. గెలచినవారు మిస్ సెంటినరీగా ప్రకటింపబడుతారు.

ఆగస్టు 10 వరకు ఎంట్రీలు పంపుకోవాలి.

విజ్ఞాన నికేతనము

ఖమ్మంమెట్టు, ఆగస్టు 3

28-7-57 ఆదివారం ఉదయం 11 గంటలకు స్థానిక వర్తక సంఘభవనమునందు విజ్ఞాననికేతన గ్రంథాలయ కార్యనిర్వాహకవర్గ ఎన్నికలు జరిగినవి. ఈ దిగువ ఉదాహరించినవారు ఏకగ్రీవముగా ఎన్నుకోబడినారు

సుగ్గుల అక్షయలింగంగుప్త అధ్యక్షులు, పసుమర్తి వెంకట లక్ష్మయ్య ఉపాధ్యక్షులు, కారంశెట్టి నర్సయ్య కార్యదర్శి, ఎర్రం విశ్వనాథంగుప్త సహాయ కార్యదర్శి, మేళ్ళచెర్వు వెంకట సూర్యలక్ష్మీనరసింహారావు కోశాధ్యక్షులు.

కార్యనిర్వాహకవర్గ సభ్యులుగా ఇంకొక పదిమంది ఎన్నికైనారు.

ఇందుర్తి నియోజకవర్గ పి.యస్.పి. సమావేశం

ఇందుర్తి, ఆగస్టు 3

29-7-57 వ తేదీన కరీంనగరం జిల్లాఇందుర్తినియోజకవర్గపి.యస్.పి. సభ్యుల సమావేశం తోటపల్లిలో జరిగింది. ఈ సమావేశమునకు శ్రీ బి. వేంకట రామారావుగారు అధ్యక్షత వహించారు. నియోజకవర్గంలో పలు ప్రాంతములనుండి కార్యకర్తలు సమావేశమునకు వచ్చిరి.

ఇందుపాల్గొన్న ప్రదేశపి.యస్.పి. కార్యదర్శి శ్రీ జి.సి. కొండయ్యగారు జాతీయ, అంతర్జాతీయ రాజకీయ విషయాలపైనను రెండవ జనరల్ ఎన్నికల అనంతరం భారతదేశ రాజకీయ పరిణామములపైనను వివరముగా మాట్లాడిరి. రెండవ ఎన్నికలు స్పష్టమైన రాజకీయ మార్గాలలో దేశాన్ని పెట్టేస్థితిని సృష్టించాయని. చిన్నచిన్న పార్టీలకు ఇక భారత రాజకీయాలలో స్థానం వుండనేరదని జనసంఘం, హిందూమహాసభ, రామరాజ్య పరిషత్తు, రెవల్యూషనరీ సోషలిస్టుపార్టీ, లోహియా సోషలిస్టు పార్టీలు ఎన్నికలలో ఎలా దెబ్బతిన్నాయో చెప్పి, రానున్న నాలుగేండ్లలో ప్రభుత్వ ఆర్థిక పద్ధతులు ప్రజలలో తీవ్రమైన అసంతృప్తిని, అందోళనను సృష్టించనున్నవని, కాంగ్రెసు తరువాత పి.యస్.పి. యా, లేక కమ్యూనిస్టు పార్టీయా, ఎవరు దేశానికి వారసులనే సమస్య ఉత్పన్నం కానున్నదని, అట్టి పరిస్థితిని వినియోగించుకొన పి.యస్.పి. చక్కగా ఆర్గనైజ్ కావాలని ఉద్ఘాటించారు.

రాత్రి బహిరంగసభ జరిగింది. బహిరంగసభకు ముందు పి.యస్.పి. కార్యకర్తల ఊరేగింపు జరిగింది. సభలో శ్రీయుతులు బి. వేంకట రామారావు, జి. సి. కొండయ్య, కొండలరావు, టి. హెచ్. కిషన్ రావు వగైరాలు మాట్లాడినారు. రమేశ్, జగన్నాథంగారలు గేయములు పాడినారు.

హైద్రాబాద్ రేడియో కేంద్ర అభివృద్ధి

కర్నాటక హిందుస్థానీ సంగీత సమ్మేళనానికి ప్రధాన ప్రాతిపదిక కాగలదు

(శ్రీ బి.ఎస్. రాజారెడ్డి)

భారత ప్రభుత్వము దేశం మొత్తానికి ఒకే సంస్కృతి సాధించ ప్రయత్నిస్తున్నది. ఈ ఏక సంస్కృతి అనేది లలిత కళల ద్వారా సాధించే ప్రయత్నమని ముఖ్యంగా గమనించవలసిన విషయం. దీనికై ఆల్ ఇండియా రేడియోను సాధనంగా ప్రభుత్వం ఉపయోగిస్తూంది. దీనికి ప్రభుత్వ ప్రచార శాఖా మంత్రి డాక్టర్ కేస్కర్ చాలా కృషి చేస్తున్నారు. ప్రభుత్వ పరంగా గాక విడిగా భారతీయ ఐక్యతకు, అభ్యుదయానికి పాటుపడే సంస్థలు ముఖ్యమైనవి పత్రికలు, సినిమాలు, వీరి కృషి కూడా అభినందనీయమైనదే అనడానికి సందేహించ నక్కరలేదు.

రేడియో ఇప్పటికి చాలా వరకు అందుబాటులోకి వచ్చి ప్రజలకు మనోరంజన సాధనమైంది. ప్రయోజనం కూడా అదే ఇందుకై ఉపయోగపడేదిగానం. ఈ గానం అనేక రూపాల్లో శ్రావ్యంగా శ్రవ్యపద్ధతిలో ప్రసారమౌతుంది. ఇందుకై ప్రభుత్వం నడిపే కార్యక్రమముస్థూలంగా ఇలా ఉంది; శాస్త్రీయ సంగీత సభలు, నృత్య నాటికలు, సుగమ సంగీతం, జానపద గీతా కార్యక్రమాలు, గేయ నాటికలు, వాద్య సమ్మేళనాలు, లయ విన్యాసాలు, సంగీత నాటక బహిరంగ ప్రదర్శనాలు మొదలైన అనేక రూపాల్లో నాద ప్రధానమైన గానం ప్రజలకుఅందించడం. ఇంకా పిల్లలకు, విద్యార్థులకు గానంతో గూడిన విజ్ఞాన విషయాలు ఏర్పాటు చేస్తున్నారు. పై కార్యక్రమాలు నడిపేందుకు రేడియో కేంద్రాలలో నిష్ణాతులై, అనుభవం గలిగిన పండితులను నియమించామని ప్రభుత్వం చెప్పుతోంది. ఇందుకై న్యూఢిల్లీని హిందూస్థాని సంగీత కార్యక్రమాల కేంద్రంగా చేసి ఒక ఛీఫ్ ప్రొడ్యూసరును నియమించింది. కర్ణాటక సంగీత కేంద్రంగా మద్రాసులో ఒక ఛీఫ్ ప్రొడ్యూసరును నియమించింది. హిందూస్థానీ సంగీత కార్యక్రమమున ఢిల్లీ కేంద్రంగాను, మద్రాసు కర్ణాటక సంగీత కేంద్రంగాను నడుస్తున్నవి. న్యూఢిల్లీలో 1952 నుంచి జాతీయ కార్యక్రమమను పేరట ప్రతి శనివారం రాత్రి 9-30 నుండి 11 వరకు నడుపుచున్నారు. ప్రతి సంవత్సరం నవ గాయకులను ప్రోత్సహించే నిమిత్తం సెప్టెంబరు నెలలో ఆయా రేడియో కేంద్రాలలో సంగీత పోటీలు జరుపుచున్నారు. ఇందులో సెలెక్టయినవారు అక్టోబరులో ఢిల్లీ, మద్రాసులలో అంతిమ పోటీలో పాల్గొని బహుమతులు పొందుచున్నారు.

ఈ విధంగా ఆల్ ఇండియా రేడియో ద్వారా భారతీయ సంగీతాన్ని సాధించ ప్రయత్నిస్తున్నారు. దేశం మొత్తాన్ని ఏక సంస్కృతిగా చేసే ప్రయత్నమిది. ఈ ప్రయత్నం ద్వారా దేశానికంతటికీ ఒకే రకమైన సంగీతం, అంటే దేశం మొత్తంమీద ప్రజలందరూ ఒక రకమైన సంగీతం విని ఆనందించేందుకే ప్రయత్నం.

బాగా పరిశీలిస్తే మనకు కనపడేది, ఒక్క మాటలో సినిమా సంగీతంవలన శాస్త్రీయ సంగీతం దెబ్బతినకుండా కాపాడబడింది. రెండవదిగా, ఇంత వరకు క్రమ శిక్షణకు అలవాటుపడ

[6 వ పేజి చూడుడు]

త్వరలో విడుదల.

"పక్-హి-రస్తా", "అఫ్‌సానా", "నాస్తిక్" అండ్ "హం-సబ్—చోర్ హై" నిర్మాతకులు.

"ఐ. యస్. జోహార్"

ఇప్పుడు మరియొక సరికొత్త చిత్రమును తయారుచేయుచున్నారు. ఇది వినోదము లోను సంగీతము లోను అసమానమైనది.

మాడరన్ థియేటర్స్ వారి

కిత్న-బదల్-గయ-ఇన్సాన్

పంచరంగులలో

తా॥ నళినిజయవంత్, అజిత్, ఐ. యస్. జోహార్.

సరగీతము: హేమంత్ కుమార్.
లిరిక్స్. బెహారి.

జంటనగరములలో మీ అభిమాన థియేటర్లలో

(ఇది పూర్ణ పిక్చర్స్ లిమిటెడ్ రిలీజ్ అని జ్ఞాపకముంచుకొనండి.)

(cima.)

దృఢగాత్రులందరు ఈ చిత్రమును చూచి వారి అభిప్రాయమును మార్చుకొనెదరు.

ముక్తి ఫిలిమ్స్

"జనమ్ జనమ్-కె-పేరే"

తా॥ నిరూపరాయ్, మన్‌హర్ దేశాయ్, బి.ఎమ్. వ్యాస్, కృష్ణకుమారి, సతీష్‌వ్యాస్, ఖుహీపాల్,

దర్శకత్వం:- మనూ దేశాయ్. సంగీతం:- ఎస్. ఎన్. త్రిపాఠి. లిరిక్స్:- భారత్‌వ్యాస్.

ప్రభాత్ హైద్రాబాద్.

ఆదివారమునాడు ప్రత్యేకమ్యాటిని 12-30 గం॥

సోమవారము నుండి ప్రత్యేక మ్యాటినీలు సా॥ 3-30 గం॥

లక్ష్మి - వరంగల్. 15-8-57 నుండి; శారద—నాందేడ్.

(Trupix) శ్రీ సినీ కార్పొరేషన్ రిలీజ్.

8 వ సంయుక్త వారము.

శ్రీ పిక్చర్స్‌వారి "బంది"

తా॥ అశోక్‌కుమార్, కిషోర్‌కుమార్, అనూప్‌కుమార్, శ్యాము, వీనారాయ్, నందా, కన్హయ్యాలాల్, క్రిష్ణకాంత్.

దిల్‌షాద్ హైద్రాబాద్ & మనోహర్ సికింద్రాబాదు.

నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥

Trupix. విజయా రిలీజ్.

8-8-1957 నుండి గొప్ప విడుదల.

ప్రతివారిని ఆకర్షించు ఇది ఒక గొప్ప చలన చిత్రం.

కలాకర్ట్ ప్రయివేట్ లిమిటెడ్ వారి కానుక.

చేతన్ ఆనంద్ వారి

* అంజలి *

తా॥ నిమ్మి, శీలారమణి, సితార. చేతన్ ఆనంద్, సంజీ, కుమ్‌కుమ్, రాజ్‌కుమార్.

లిరిక్స్. న్యాయశర్మ. దర్శకత్వం: చేతన్ ఆనంద్.

ఒకే పర్యాయము:

దీపక్ మహల్ హైద్రాబాదు. కమల్ హైద్రాబాదు. ప్లాజా సికింద్రాబాదు.

ఎక్కువ తరగతులకు అడ్వాన్సు బుకింగ్: ఉ॥ 11-0 నుండి సా॥ 1-0 గం॥ వరకు.

Trupix దిల్‌షాద్ ప్రయివేట్ లిమిటెడ్ విడుదల.

పాఠ్యగ్రంథ ప్రచురణకు కార్పొరేషన్ నిర్మాణం

వ్యవహార నిర్వహణకు ఐదు కమిటీలు

(సూచకులు :- శ్రీ పోపూరి నరసింహం, శ్రీయామముజాల శంకరం)

ప్రభుత్వం పాఠ్యపుస్తక ప్రచురణ చేపట్టనున్నదని, అసెంబ్లీలో విద్యామంత్రి చేసిన అమూల్య ప్రకటన హర్షణీయమైన విషయంగా కనపించలేదు. పలువురి అభిప్రాయ సేకరణకూడా ప్రజాస్వామ్య ప్రభుత్వానికి అవసరము కనుక మేము కొన్ని సలహాల నివ్వనిశ్చయించాం-

ఇదొక మహోన్నతమైన పథకము- విద్యారంగంలో సర్వసామాన్యంగా కనపించే లోపము లన్నింటిని తొలగించేది; చక్కబరచేది- ఈలాంటి లక్షణాలన్నీ గల పథకం ప్రభుత్వంకడ లేదన్న మాట ఖాయం ఎవరో, ఏమో చెబుతున్నారని అనుకోక ఆసాంతము చదివి అవగాహన చేసుకొని ఆలోచించమని అర్థిస్తున్నాం.

సెమిగవర్నమెంటల్ కార్పొరేషన్ ఆవశ్యకం

ప్రభుత్వ పరంగా జరిగే పాఠ్యపుస్తక [illegible] వల్ల, ఉపాధ్యాయులకు కాగితాలు ఆర్థికంగా [illegible] సాంఘికంగానేమి,- అటు కార్యవిధానాచరణాదులయందేమి,- ఉపయుక్తంగాను, ప్రోత్సాహకరంగాను, సంతృప్తి సమాధానాలు చేకూర్చేదిగాను ఉండదు-

ప్రభుత్వపరంగా జరిగినప్పుడు ప్రభుత్వానికి అవసరమైన, అనుభవమైన సాహిత్య ప్రచురణ-స్కీములూ- యీనాడు కాకపోతే మరోనాడు- జరిగే అవకాశముంది- అలా కొంతమంది ప్రముఖులు తమ అభిప్రాయాలు వెలిబుచ్చారు.

అందువల్ల ఈ [illegible] నేతృత్వంలోనూ, [illegible] ప్రభుత్వానికి వివిధమైన [illegible] కూడదు- ఈ పాఠ్య పుస్తక [illegible] స్వతంత్ర స్వతంత్రము [illegible] ప్రత్యేక ప్రతిపత్తి గలిగి వ్యవహరించ గలదియై యుండాలి.

ప్రచురణ కార్యం చేపట్టినప్పుడు అయిదారు జిల్లాలను ఒక జోనులో ఉంచాలి- అచ్చటి పాఠ్యపుస్తకాలు అన్నీ ఒకే రకంగా ఉంటాయి- ఆ జోనుద్వారా ప్రచురింపబడి ఆయా పాఠశాలలకు అందజేయబడుతాయి- ఇట్లా ఆంధ్ర ప్రదేశ్ మొత్తంమీద అయిదారు జోనులు బయలుదేరుతాయి- వీటిమీదఉండే సెంట్రల్ జోను అధికారము చలాయిస్తూ, సలహాలిస్తూ, సహాయపడుతూ ఉంటుంది.

రాష్ట్రమంతటికి ఒక జోను ద్వారా అందజేయటం కాస్తంత కష్టము, కష్టతరం- పనురదుకూడాను- ఈ జోనల్ సిస్టంలో యీ యాతి బాధలుండవు. సులభం.

అయితే యిప్పుడున్న ప్రచురణ నెందుకు మార్చాలనే విషయం ఆలోచిద్దాం- ఎవరో వ్రాసిన పుస్తకం, అది కట్టువాడి కెంతవరకు ఉపయోగమో-ఉపకరిస్తుందో- ఊహించకుండానే అనుమతిస్తున్నారు- అంతగుడిగ్గా- అంటే పాఠ్య పుస్తకాలు చదవి మీరే ఒక నిర్ణయానికి రమ్మంటున్నాం. నిజం చెప్పాలంటే ప్రభుత్వానికింత నిశిత దృష్టి కూడా ఉండటం కష్టం- అందుకే అది ప్రత్యేక, ప్రతిభాసంపన్నులైన వ్యక్తులకు వదలాల్సిన విషయము.

ఎన్ని కొత్త పదములతో, ఎన్ని పాఠాలతో, ఏ ఏ విషయాలపై, ఏ క్లాసుకు ఎలాంటి పుస్తకం, నిశితంగా విమర్శించి, అనుభవపూర్వకంగా నిర్ణయించి, ప్రచురించ వలసిన కాలం ఏతేదిండి అది ప్రభుత్వానికి, ప్రచురణకర్తలకుకూడా చారిత్రమైన విషయం-

అనుభవజ్ఞుడు, మేధావి అయిన ఉపాధ్యాయుని పలాని విషయము గురించి, ఫలాని ఫలాని పుస్తకాలు చదివి, ఇని, కొత్తమాటలతో, పదాలతో, ఇన్ని పేజీలు వచ్చేటట్లు వ్రాసుకొని రమ్మంటాం- అలా వచ్చిన విషయాలను పరిశీలించి, పరిశోధించి, సంపుటీకరిస్తాం- ఆ ఉపాధ్యాయనకు తగిన పారితోషికము యిస్తాం-

ఇప్పుడు ఏ ఒక రిద్దరివో వస్తున్నాయి- వాస్తవ ఉపాధ్యాయులు కారు- ఉన్నా- స్వల్ప ప్రతిఫలానికాశించి తమ పుస్తకాలను ఏ ప్రచురణకర్తకో యిస్తున్నారు.

ఇట్లా వచ్చిన లాభాలనుంచి నిరంతర దారిద్ర్యంతో నలిగే ఉపాధ్యాయుల జీతాలు పెంచి, వారి సంపూర్ణ సహకారం పొందటానికి వీలుంది- ఇతరత్రాకూడా వారికి సరైన ప్రోత్సాహం, ప్రతిఫలము ముట్టినప్పుడు, ఉత్సాహం, విశ్వాసము, అభిరుచి కలిగి అధ్యాపన బాగా చేస్తాడు; కట్టువాడు బాగుపడతాడు.

ప్రస్తుతం అమలుజరుపజూస్తున్న బేసిక్ విద్యావిధానానికిది బాగా తోడ్పడుతుంది. స్కూళ్ళలో తయారయే బట్టలను పార్సిళ్ళకు, వి. పి. లకు, కాగితాలను ప్రూఫ్‌రీడర్లకు ఇతరమైనవాటిని ఇతరత్రా అనుభవంలో, ఆచరణలో- దానికి దీనికి విడదీసి లంకె వేయవచ్చు.

ఇట్లా ప్రచురింపబడిన పుస్తకాలకు యింత విపరీతమైన ధరలు వుండవు. అటు ప్రభుత్వానికి, ఇటు ప్రజానీకానికి రుచి లాభదాయకమైన విషయం. ఇప్పుడో! రెండు అణాలతో వచ్చే "హిందు" పేపరులో గల కాగితాలన్ని కాగితాలతో ప్రచురితమైన పాఠ్య పుస్తకము రూపాయినుంచి రెంటిదాకా ఉంటోంది. ఎంత దోపిడియో ఆలోచించండి.

దేశంలో నేడున్న నిరుద్యోగ సమస్యను కొంతవరకు నివారింపవచ్చు- జోనులలో ముద్రణలో, ఇతరత్రా వాలాయుంది కవకాశముంది.

ఇట్లా ప్రచురింపబడిన పుస్తకాలు విద్యావిషయానికి, రకానికి, తరగతికి-ప్రాధాన్యమిస్తాయి. రాజకీయ తదితర విషయాలకు ప్రాధాన్యంఉండదు- ఉండకూడదు అందుకే ప్రభుత్వపరంగా జరుగకూడదంటున్నాను.

ఈ విధమైన ప్రచురణ వల్ల విద్యాశాఖ స్వయంపోషక, స్వయం సమృద్ధి గలదిగా రూపొందటానికి చక్కని అవకాశముంది.

ఇలా జరిగినప్పుడు ఉపాధ్యాయులకు యీ నీచత-యీ చిన్నతనంగా చూడటం- ఉండదే మోనని మా భావన.

ఫిల్ము ప్రొడక్షను కమిటీ అని ముందు చదువుతారు. ఉత్సాహులు, శక్తి సామర్థ్యాలు గల ఉపాధ్యాయ, విద్యార్థులు-రచనలు చేయుటకు, అభినయించుటకు అవకాశముంది- ఆ విధంగా కొంత ప్రతిఫలం ముట్టజెప్పవచ్చు

ఇట్లా ప్రచురింపబడిన పుస్తకాలను రెండు లేక మూడు సంవత్సరాలకు మార్చివేయవచ్చు.

ప్రచురణకర్తల చేతిలోంచి యీ ప్రచురణ తొలగించినపుడు ఉత్తమ సాహిత్య ప్రచురణకు పూనుకుంటారు- సాహిత్యంలో పోటీ-రేస్-ఎర్రపడి కవులు, పండితులు కలాలు సారిస్తారు- తగిన ప్రతిఫలానికి అవకాశముంది.

ఆర్థిక విషయం అడ్డం కావచ్చు. ప్రభుత్వం ఏరూపేణ అయినా యీ కార్పొరేషనుకు తోడ్పడి నాలుగైదు సంవత్సరాలలో తమ పెట్టుబడిని వెనక్కు తీసుకొనవచ్చును,

ప్రజానీకంనుండి బాండ్స్ ద్వారా అప్పుగా రాబట్టవచ్చును-

ఇది చాలా ముఖ్యం- 'విజువల్ ఎడ్యుకేషను ఫీ' అని ప్రతి విద్యార్థి నుండి వసూలు చేసిన డబ్బు ప్రతి స్కూలులోనుండి- విద్యార్థులకు దానికి సరిపడ్డట్టు ఒక్క విద్యావిషయానికి దలనచిత్రం చూపిన పాపాన పోలేదు- కొన్ని కొన్ని స్కూళ్ళలో 40 వేలకు మించి ఉన్నట్టు వినికిడి- అయిదారు వేలకు ఏ స్కూల్లోనూ తక్కువ లేదు- (ముఖ్యముగా అంధ్రప్రాంతంలో) పాఠ్యపుస్తక ప్రచురణావశ్యకత ఎక్కువ కాబట్టి ఆ ధనం కైవసం చేసుకొని తద్వారా ప్రణాళిక అయ ప్రదర్శం చేయవచ్చు-

కేంద్రంనుండిగాని, తద్వారా ఏ ప్రపంచ ఆర్థిక సంస్థలనుండిగాని అప్పుగా తెచ్చుకో వచ్చును.

అమలు చేయదలచుకుంటే అనేక మార్గాలున్నాయి.

ఐదు కమిటీలు

ఇక మేంచెప్పేది వినండి. పాఠ్యపుస్తక ప్రచురణకుముందు యీ కింది కమిటీలను క్షుణ్ణంగా ఆకళింపు చేసుకోండి. ప్రచురణకు ఈఅయిదు కమిటీలు ముఖ్యం.

(1) ఎగ్జిక్యూటివ్ కమిటీ: మొత్తం పథకం అమలు జరపటానికిది తోడ్పడుతుంది. ఆర్థిక వ్యవహారం దీని చేతిలో ఉంటుంది. రిసెర్చి కమిటీ సహాయంతో ధనపంపకం చేస్తుంది. ప్రతిచోట ప్రతి విషయాన్ని నిశితంగా చూస్తుంది. పంచిన సొమ్ముపై ప్రతి అంశంలో ప్రతిస్థాయిలో ఆడిట్ చేయిస్తుంది.

అందుకే యిందులో యీ కింది వారి నభ్యత్వం అవసరం.

(1) విద్యాశాఖ డైరెక్టర్-ఎక్స్ ఆఫిషియో అధ్యక్షుడు.

(2) మూడు విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్సిలర్లు

(3) రిటైరైన లేక తదితర మేధావంతులైన స్కూళ్ళఉపాధ్యాయులు.

(2) రిసెర్చి కమిటీ: అన్ని కమిటీలలో ఉన్నతమైంది. ప్రతి కమిటీ పరైన దృక్పథంతో నడుస్తోందా? లేదా? చూడాలి. ప్రణాళిక అమలులో అవసరమైన అన్ని విషయాలలో తమ అపూర్వమేధాశక్తిని ఉపయోగించి సలహాలివ్వాలి- ఇందుకే ప్రతి జోనునుండి వాళ్ళ వాళ్ళ అభిప్రాయాలతో తమ అభిప్రాయాలను మేళవించి సలహాలివ్వాలి- జోనులను సరిగా విడదీసి మేధావంతులను ప్రతి జోనులో పంపకము చేయాలి- అన్ని కమిటీలమధ్య సామరస్యం నెలకొల్పాలి. పథకానికి తాళంచెవి-

ఈ కమిటీలో విపరీతానుభవం కలిగిన అశేషశేముషీ- దురంధరుల అవసరముంది- 10వ- టీచరుఉద్యోగం కనీసార్హత. వీరిని ఎగ్జిక్యూటివ్ కమిటీ నిర్ణయిస్తుంది-

(3) పాఠ్య పుస్తకాల పోటీ నిర్వహణ కమిటీ: పథకానికి కీలుబొమ్మ. నిలబడును ఆసాంతం క్రొత్తత్రోవలో పెడుతుంది- ఏ ఏ తరగతికి, ఎన్ని కొత్త మాటలతో పదాలతో పాఠాలతో ఏ ఏ విషయాలమీద వ్రాయాలో నిర్ణయిస్తుంది రిసెర్చి కమిటీ సలహాల తీసుకుంటుంది- వ్రాసేది వివిధ రచయితలయినా వ్రాయించేవాళ్ళు ఒక్కళ్ళే కాబట్టి సరైన స్థాయిలో ఉంటాయి పుస్తకాలు రిసెర్చి కమిటీ సలహాల తీసుకొని ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుల నిర్ణయిస్తుంది- ఇందులో వివిధ రకాల వ్యక్తులు చాలామంది కావాలి

(4) ఫిల్ము ప్రొడక్షన్ కమిటీ: విద్యావిషయాలపై, భారతీయ సంస్కృతి సాంప్రదాయాలపైశాస్త్రం, పిల్లల మనస్తత్వాలపై - తదితర వాటిపై వార్తావిశేషాలాంటి చిత్రాల నిర్మిస్తుంది- అర్హత యోగ్యత ప్రావీణ్యంగల విద్యార్థి, ఉపాధ్యాయులకు అవకాశముంటుంది- అన్ని విషయాలలో మొదటి రెండు కమిటీల సలహాలను తీసుకోవాలి- కావలసిన కథలు మూడవ కమిటీ అవశ్యకత ఉంది-

(5)-సాంస్కృతిక కమిటీ: తొందరగా అర్థంకాదు- అనవసరమనిపిస్తుంది- రిసెర్చి కమిటీలో ఒక భాగముగా చేస్తే ఫరవాలేదు- విడిగా ఉంటేనేమంచిది. సంస్కృతికి, సంప్రదాయానికి, నీతికి, కళకు, విద్యా విషయాలకు తదితర వాటిపై ప్రచారంచేస్తుంది- ప్రజానీకంనుండి, ఉపాధ్యాయ బృందంనుండి పథకపు కష్టసుఖాలను, ఇతర విషయాలను తెలుసుకొని రిసెర్చి కమిటీకి కావలసిన వివరాలు సంపాదిస్తుంది. దీని సహాయంతో రిసెర్చి కమిటీ లోటుపాట్లను గ్రహించి, కావలసిన మార్పుచేర్పుల చేస్తుంది. సభ్యులు కొద్దిమందిచాలు.

ఫిల్ము ప్రొడక్షను కమిటీకి వసూలు చేసే విజువల్ ఎడ్యుకేషన్ ఫీజు చాలు. పాఠ్య పుస్తక ప్రచురణ ముఖ్యం కాబట్టి ఆ ధనం కావాలన్నాం. మరోయత్నం సఫలమయితే పని వెంటనే ప్రారంభించవచ్చు.

అటు ప్రభుత్వాన్ని, యిటు ప్రజానీకాన్ని, విజ్ఞాన వేత్తలను కూలంకషంగా విమర్శించుకొని ఒక నిర్ణయానికి రమ్మంటున్నాం. ఆలోచించండి.

ఇన్ని విధాల యీ ప్రచురణ కావాలి. అప్పుడు సత్ఫలితానికే అవకాశ ముంది. అదిగాక దేశమంతా ఒక్కసారిగా అమలులో పెట్టకండి ఒక జోనులో పరిశోధించిచూడండి.

మేము చెప్పినదంతా మంచి అని చెప్పం. మా కన్నా అనుభవజ్ఞులు, విజ్ఞానవేత్తలు చాలామంది ఉన్నారు. అందరూ ఆలోచించండి.

మొన్ననే వెలసిందిఆంధ్రప్రదేశ్. మహత్తర విషయాలను చేపట్టి ఇతర రాష్ట్రాలకు మార్గదర్శి కావాలని మా కోరిక.

నన్ను మలచిన పుస్తకాలు

కీ॥ శే॥ రైట్ ఆనరబుల్ వి. ఎస్. శ్రీనివాసశాస్త్రి

నేనేదో ఒక పుస్తకాన్నో, లేదా, చాలా గొప్పదనుకున్న నాలుగయిదు పుస్తకాలనో పట్టుకు చేపుతూ ఘటాన్ని కొను మాట్లాడితే నా నోట దొర్లే 'అభిమాన గంథాల' బావతుకేమీ లేదు. ఆఖరికి రామాయణం కూడా రోజూ చదవను. అలా అని, కనబడ్డ ప్రతి పుస్తకం చదవేసేటంత విశాల హృదయమూ లేదు. అలా ప్రతీది చదవేసే చాలా మంది లాగు నాకు, సర్వతోముఖమైన అభిరుచి లేదు. మంచీ చెడ్డా చూడకుండా నేను ఏ పుస్తకమూ చదివెయ్యలేను. మాటరచనకి నా మిత్రుడు కె. బి. రామనాథన్ తత్వం చూద్దాం ఆయన ప్రొఫెసరు ఆయన ప్రతీదీ చదవేస్తాడు. దానికి హద్దూ పద్దూ లేదు. అందుకే ఆయనకు రోజుకు 24 గంటలు చాలేవి కావు. ఆయన దగ్గర పుస్తక పఠనం గురించి నేను చాలా కీలకాలు తెలుసుకున్నా. ఒకటి గుర్తొస్తోంది.

వైద్యే సాహిత్యమున్నా, డిటెక్టివ్ సారస్వతమన్నా ఆయనకి విపరీతమైన అభిమానం పొంగి పొర్లేదికాదు. అయినా ఒక్కొక్క పుస్తకం చదివినపుడు అది పఠితల్లో ఎంత నంచిలనం కలిగించినా ఆయన మాత్రంచలించేవాడుకాదు. 'చూద్దాం' ఒక ఏడాది, ఇది ఉండేదో ఊడేదో తెలుస్తుంది'' అనేవాడు.

ఈ జాతి పుస్తకాలు చదవడం దుర్వ్యసనంవంటిది. సిగరెట్లు కాల్చడం, పొగాకు నమలడం వంటిది. వాటిలాగే అలవాటయిన కొద్దీ మనిషిని లొంగదీసుకుంటుంది. తెరిపి లేకుండా అస్తమానం అదేపని అదే ధ్యాసగా తయారవుతుంది. ఇలా అయిపోయిన వాళ్ళని చాలామందిని చూశాను. వాళ్ళది నిత్యకర్మ. ఈ కర్మకాండలో ఆటంకం వాటిల్లితే అంటే పుస్తకం మధ్యలోఆపాల్సివస్తే- వాళ్ళ మనస్సు చివుక్కుమంటుంది. హృదయం గాయపడుతుంది. అయితే చదువుతున్నంతసేపు ఏదో చాలా ఆనందం అనుభవిస్తూఉండటం మాత్రంకల్ల. నాకు ఈ జాతి పుస్తకాలంటే ఎన్నడూ అష్టంలేదు. కాగా, ఇపుడవి చదవడం అనది ఒక పాపకార్యంగా భావిస్తాను ఒక గంటపేపుకూడా అటువంటి పుస్తకాలు చదవడానికి మనసొప్పదు.

చిన్నప్పటినుంచి పుస్తకాలంటే నాకు గౌరవ భావంఉంది. అయితే అవి కేవలం విజ్ఞానప్రదాయకాలు అని భావించి చదవలేను. అవి నా ప్రవర్తననుతీర్చి దిద్దుకోడానికుకూడా నాకు ఉపకరించాయి ఒక పుస్తకం మంచిదని తోచినపుడు దానిద్వారా మంచి చెడ్డా, కుడి ఎడమాతేల్చుకోగలిగాను. ఇదమిత్థంగా తెలుసుకోగలిగాను- మనం చదివే ప్రతి పుస్తకమూ మన మనోవికాసానికి దోహదం చేస్తుంది. కొట్టాచ్చినట్టు కనబడకపోయినా జీవితంమీద మన అభిప్రాయాలకు కాస్తో కూస్తో మెరుగుదిద్దుతుంది ఒక విధంగా ఇది నిజమే. నా మటుకు నేను పుస్తకం పట్టుకున్నప్పుడు, ఈ నదుసాయాలు ఎలాగా అనులు జరుగుతాయన్న ధీమాతో దాన్ని చదవి పారేసేవాడిని కాదు- అంతకన్న, కక్కుర్తి భక్తి ప్రపత్తులతో పఠనానికి ఉపక్రమించేవాడిని చదువుతూ చదువుతూ ఎక్కడో ఆగిపోయేవాడిని. అక్కడి నుంచి చదివినవాక్యాలలో కార్యాంశం ఏమిటని ఆలోచించేవాడిని అప్పటికి చదవిన కొత్త భావాలను మననంచేసుకుని వాటిలోఉన్నసత్యాన్ని వంట పట్టించుకుని నాలో నిలుపుకోడానికి ప్రయత్నము చేసేవాడిని ఇపుడు చేసేవో నాలుగు పుస్తకాల పేర్లు చెప్పబోతున్నా. అవి నాకు మేలు చేశాయనికూడా చెబుతాను. ఈ రెండు ముక్కలూ విని, మీరు కూడా ఆ నాలుగు పుస్తకాలే చదవాలంటున్నాననుకోకండి నా అభిప్రాయం అదికాదు. నాకప్పుడు ప్రాయమైనది మీకు విషతుల్యం కావచ్చు- అనలదీకాక మనము ధరించే దుస్తుల ఫాషన్లలాగే పుస్తకాలు కూడా మారిపోతూంటాయి. నాకు గొప్పవనిపించే పుస్తకాలు మీకు నచ్చకపోవచ్చు- మీ మనోవికాసానికి దోహదం చేయకపోవచ్చు-

చిన్నప్పుడు ఎడ్డువర్తు కథలు చదివాను- అవి ఆ దశలో నాకు మేలుచేశాయి, స్నైల్సు పుస్తకాల్లో ధర్మబోధలు భారీఎత్తున ఉండేవి నాకు బిరాకేసేది- ఆ తరువాత విజ్ఞానశాస్త్ర విశేషాలు నన్నాకర్షించాయి. ఆవెంతో అద్భుతంగా ఉండేవి- వాటిని తెలుసుకోవాలన్న కుతూహలంపెరిగింది- విజ్ఞానశాస్త్ర ప్రగతికి ప్రధానమూ జీవతుల్యమూ అయిన ఈ కుతూహలబుద్ధి తత్వాన్ని నేనుఅప్పుడే వంటపట్టించుకున్నానుతలచుకుంటే ఇపుడూ ఆశ్చర్యం వేస్తుంది- విజ్ఞానశాస్త్ర మార్గాలను అర్థం చేసుకోడానికి టిండాల్ ఉపన్యాసాలు నాకు చాలా సహాయం చేశాయి- నా బుద్ధి ఇటు చేపు మళ్ళడానికి, యీ మార్గంలో ముందుకు సాగడానికి ఆ రోజుల్లో చాలా దోహదం చేశాయి మరొకపుస్తకం [illegible] ఇన్‌సెబర్'' అనే [illegible] హక్స్‌లీ [illegible]- ఆ గేయ రచయిత [illegible] రాసిన ''హ్యూమన్ జీవితం'' నేను క్లిష్టతర విషయాలు అర్థం చేసుకోడానికి తోడ్పడింది- అసలు ఆ పుస్తకంలో హ్యూమన్ జీవిత కథను ఒకే ఒక ప్రకరణంలో పూర్తి చేశాడు- మిగతాదంతా హ్యూమన్ భావాలనూ, దృక్పథాలను వివరిస్తూ వ్యాఖ్యానిస్తూ రాసినది-

ఆధ్యాత్మిక శాస్త్రం గురించిన పుస్తకాలుకూడా నేను కాలేజీ రోజులలో తెలుసుకోనందుకు విచారం కలిగింది. అందులో హక్స్‌లీ పరిశీలించి చర్చిస్తున్న ఒక్కొక్క సిద్ధాంతాన్ని చూస్తూఉంటే దాని తుదీ మొదలూ ఓపట్టాన తెలిసేది కాదు. అతి నెమ్మదిగా ముందుకు సాగేవాడిని. ఒక్కొక్కప్పుడు నిరాశతో క్రుంగిపోయేవాడిని- కాని ఓటమిని ఒప్పుకోడం నాకుగిట్టదు. అప్పుడూ అంతే, నేను పట్టుదలతో పని చేస్తే ఎంతటిదానైనా సాధించగలనని గట్టినమ్మకం- ఆ పట్టుదలతో ఆపుస్తకాన్ని పట్టుకొని ప్రశాంతంగాఉండే ఓచోట కూచునేవాడిని. ఒక్కొక్క వాక్యాన్ని జాగ్రత్తగా చదవి అందులోని విషయానికి పూర్వాపరాలు ఓపికగా పరిశీలించి శ్రద్ధగా ఆలోచించి అర్థంచేసుకో ప్రయత్నించే వాడిని. నా అదృష్టమే అనవచ్చు! నేనను కున్నదిసాధించేవాడిని. మానసికంగా సాధించే విజయాలు — ఆక్షణంలోనే కావచ్చు — అంతకు కిత్తం లభించినవే కావచ్చు విజేతకు ఇవ్వగల ఆనందాన్ని నేను అనుభవించాను. మానవుడు పొందగలిగే అన్ని సుఖాలనూ మించిన సుఖాన్ని — ఆమహత్తర అనుభూతిని నేను పొందగలిగే వాడిని ఈ ప్రయత్నంలో ఇలాగ నేను ముందుకు సాగుతున్నప్పుడు ఎన్నో ప్రతిబంధకాలు తటస్థపడేవి. గట్టెక్కుతానా అని సందేహం కలిగేది. అయితే చివరికి చాలాకష్టపడి చదివి, ఆలోచించి సుధనపడినమీదట ఆ పుస్తకంమీద అధికారంసంపాదించాను. దాన్ని పూర్తిగా స్వంతం చేసుకున్నాను. దాన్నివలన నేనుఎంతో నేర్చుకున్నాను- నా ఆలోచనాశక్తి క్రమపరంపర పరిణతి చెందాయి. చాలాసంవత్సరాల తరువాత హక్స్‌లీ వ్రాసిన మరోపుస్తకం 'ఎవల్యూషన్ అండ్ ఎథిక్స్' చదివాను. అది అక్షరాలా ఉద్గ్రంథం- ఈ రంగంలో నా విజ్ఞానార్జన ఒక పరిహారం చెందడానికి ఈ పుస్తకం దోహదం చేసింది. హెర్బర్టుస్పెన్సర్ వ్రాసిన 'సోషియాలజీ' జాన్ స్టువార్డుమిల్ వ్రాసిన 'సబ్జెక్షన్ ఆఫ్ విమెన్', 'ఆన్‌లిబర్టీ' 'త్రీ ఎస్సేస్ ఆన్ నేచురల్ రిలిజన్' ఈశ్రేణి గ్రంథాలే. 'సోషియాలజీ' పై స్పెన్సర్ పుస్తకం చదువుతున్నపుడు అతడు సేకరించిన అమూల్యమైన సమాచారం మానవజాతిని చిత్రించేసంఘటనలూ, నన్ను విభ్రాంతుడిని చేశాయి. శైలి కూడా అక్కడక్కడ ఉద్వేగ ప్రపూరితంగా ఉంటూ గ్రంథ విషయాన్ని ఎంతో రక్తి కట్టించేది. ఇక మిల్ శైలివేరు. ఇందుకు భిన్నమైనది. మాటలు ఏరి ఏరి ఉపయోగించే వాడు. యెంతో పొదుపుగా వాడేవాడు కూడా- విషయాన్నిక్లుప్తంగాచెప్పేవాడుఉదాహరణలు, ఉపమానాలూ అరుదుగాఉండేవి అందువలన ఆపుస్తకంచదువుతూన్నపుడు ఫలానా వాక్యంలో యెంత అర్థంగర్భితమైఉందో దాని పూర్వాపరాలేమిటో, దాని ఆంతర్యం ఏమిటో తెలుసుకునే బాధ్యత పఠితమీద ఉంటుంది. అలాగ అర్థంచేసుకుంటూ ఆలోచించుకుంటూ, ఊహించుకుంటూ చదువుతున్నపుడు ముందేం జరుగుతుందో తెలియనివాడు ఒక్కొక్క విషయాన్ని తెలుసుకుంటున్నప్పుడు కలిగే అనుభూతి, ఉత్సాహం ఎంత సున్నితంగా, ధ్వన్యాత్మకంగాఉన్నట్టు కనబడేదో అంత స్పష్టంగానూ ఖచ్చితముగానూ చెప్పినట్టు ఎంత దుర్బేధ్యంగా కనిపించేదో అంత విస్పష్టంగా ఉన్నట్టూ కనిపించేది ఇంతటి విచిత్రం భావనా ప్రపంచములో నాదొక సాహస యాత్రగా సాగేది-

ఒక భావాన్ని దర్శించడంలో దాన్ని విప్పి చెప్పడంలో సులభగ్రాహ్యమయినపద్ధతులు నేనుసాధించగలిగానంటే అందుకు మహాను భావులయిన ఈ రచయితల ప్రభావమే కారణం-

నా నైతిక ఆధ్యాత్మిక ప్రవృత్తులు వికసించడానికి నాంది పలికినవి- దాదాపు పునాది వంటివి ఆనదగ్గ పుస్తకాలు చాలాఉన్నవి- వాటిలో విషయ గాంభీర్యానికయితే నేమి, సమగ్ర సర్వతోముఖ దృష్టికయితే నేమి గట్టిగా చెప్పుకోదగ్గ మూడు పుస్తకాలగురించి చెబుతాను. వాల్టోటాల్‌స్టాయ్ వ్రాసిన 'ద కింగ్ డమ్ ఆఫ్ గాడ్ ఈజ్ విత్‌ఇన్ యు' నన్ను ముగ్ధుణ్ణి చేసి వేసింది, తన వశం చేసుకుంది- అది చదివినప్పుడు నాకు కలిగిన మహానుభూతి, ఒక గొప్ప విషయము గ్రహిస్తున్నానన్న భావం, దాని పర్యవసానమైన తృప్తి, నాకు ఇప్పటికీ గుర్తే- ఆతరువాత నేను సంస్కృతాంగ్ల భాషలలో చదివిన అనేక గ్రంథాలు ఆస్థాయినే- ఏనాడో ఆ రోజున ఆపుస్తకం నా హృదయాన్ని వశంచేసుకొని నన్ను పరవశుడ చేసిన సందర్భం నేను ఏనాటికీ మరువలేను-

హార్డీ వ్రాసిన 'టీస్ ఆఫ్‌ద్యూబర్గ్ విల్' చదివాను- చిరకాలంగా నాకందకుండా నన్ను వెనిగిస్తూవచ్చిన ఒక సమస్యను అర్థంచేసుకోడానికి యిది యెంతో తోడ్పడింది- స్త్రీని గురించి నా అభిప్రాయాలను దీని సహాయముతో స్పష్టంగా తెల్సుకోగలిగాను- ఆ పుస్తకంలోని నవశీర్షిక 'ఏ స్టోరీ ఆఫ్ ఎ ప్యూర్ ఉమన్' శీలవతి కథ విశేషార్థస్ఫూర్తియుతమైనది- అది పురుషుడి ఘనతకీ, భావాలకూ ఒక సవాలు వంటిది ఆపుస్తకం ఇచ్చిన సందేశం:- స్త్రీ పురుష సంబంధాలకు ప్రాతిపదిక సహనమూ, ఒకరి నొకరు అర్థంచేసుకోవాలన్న ప్రయత్నము, పరస్పర సానుభూతి, క్షమ, నయ వినయ గుణాలు, భూషణ ప్రాయాలు అన్న సూక్తి కేవలం శౌర్యలకే కాక భర్తలకు కూడా సమానముగా వర్తిస్తాయి- ఈ రెండు విషయాలను గుర్తించి నడచుకునేటప్పుడే వ్యక్తుల శీలం పవిత్రంగా ఉంటుంది. నడక ఒక క్రమబద్ధంగా నిర్దుష్టంగా సాగుతుంది- జీవితం ఆనందమయంగా ఉంటుంది- ఇదీ నేను తెలుసుకున్నది-

విక్టర్ హ్యూగో వ్రాసిన 'లా మిస్రే' లో సమాజం స్వరూప

సందర్శన ప్రధానాంశం. వ్యక్తుల మీద న్యాయ చట్టం, ఆచారము, సంప్రదాయం, ఆర్థిక పరిస్థితులు, పరిసరాల పారిశుద్ధ్యం, ఇంకా

(4 వ పేజి చూడుడు)

స్టేన్‌లెస్ స్టీల్ వస్తువుల కొరకు
మంగళ్ అండ్ కో
సుల్తాన్ బజార్
హైదరాబాద్ - ద.
ఒక్కటే నమ్మకమైన కేంద్రము

హెచ్ డి బి
TRADE MARK
HD
పిల్లల సర్వరోగ నివారిణి
సీసా: 0-6-0.
వాడు పద్ధతి, సీసాతో పంపబడును.
అన్ని మందుల షాపులలోను దొరుకును.
దేశీ దవాఖాన
ఫోన్: 4984.
మోజంజాహీ మార్కెట్
హైదరాబాద్-1.

ది హైదరాబాద్ స్టీల్ అండ్ వైర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్
దోమల్‌గూడ - హైదరాబాద్-(ద)
నోటీసు
ఈ కంపెనీ డిబెంచర్ హోల్డర్ల సమావేశము, హైదరాబాద్-(ద) దోమల్‌గూడ, 825, గగన్‌మహల్ రోడ్ యందు ఉన్న రిజిస్టర్డు కార్యాలయమందు 14-8-1957 (బుధవారము) నాడు సా॥ 4-0 గంటలకు జరుగును. అందరు హాజరుకాగలరని ఆశిస్తున్నాము.
సం॥ యస్. ఆర్. అగర్‌వాల్
(A. A.) డిబెంచర్ ట్రస్టీ.

A. B. O. బ్రాండ్ స్టెయిన్‌లెస్ స్టీల్ మంచి పాత్రలు
మిక్కిలి సరసమైన ధరలు: హోల్ సేల్ ధరలకు
వెంటనే వ్రాయండి.
ఏసియన్ బైసికిల్ కాంపొనెంట్స్
స్టెయిన్‌లెస్ స్టీల్ పాత్రలు తయారు చేయువారు
161, యరవాడ- పూనా.

జమ్మివారి "లివర్ క్యూర్"
పసిబిడ్డల లివర్ & స్ప్లీన్ వ్యాధులకు
మా భాతాదారుల సౌలభ్యము, లాభము కొరకు మా డాక్టరు ఈక్రింద తెలుపబడిన ప్రదేశములలో వాటి ఎదుట నమోదు చేయబడిన వేళల యందు సంప్రదింపులకు దొరుకగలరు.
గమనిక: ప్రతి ప్రదేశమందు సంప్రదించవలసిన వేళలు } ఉ॥ 9-0 గం॥ నుండి 11-0 గం॥ వరకు సా॥ 3-0 గం॥ నుండి 5 గం॥ వరకు.

స్థలము.	తేది.	అడ్రసులు.
నెల్లూరు	6 ఉదయం	అజంతా కేఫ్, ట్రంక్‌రోడ్.
సికింద్రాబాదు.	8 ,,	మెసర్స్: డి. జె. ఫారిక్ అండ్ కో. కెమిస్ట్సు, జుమ్మామసీద్.
హైదార్రాబాదు.	9 ,,	మెసర్స్: డి. జె. ఫారిక్ అండ్ కో. కెమిస్ట్సు, రెసిడెన్సీరోడ్.
తెనాలి.	12 ,,	కన్యకాపరమేశ్వరీ సత్రము.
గుంటూరు.	14 ,,	మెసర్స్: మెడికల్ స్టోర్స్, కొత్తపేట.
మచిలీపట్నము.	16 ,,	మెసర్స్: ఆనంద్ ఫార్మసీ, కెమిస్ట్సు, మెయిన్‌రోడ్.
రాజమండ్రి.	19 ,,	మెసర్స్: ఈశ్వర్ దాస్ అండ్ కో. మెయిన్‌రోడ్.
భీమవరం.	20 ,,	మెసర్స్: ప్రసాద్ అండ్ సన్స్ అండ్ కో, మిస్ట్సు.
జంషడ్‌పూర్.	ప్రతినెల ఆఖరి ఆదివారము. ఉదయము అండ్ సాయింత్రం.	ఆంధ్రప్రదేశ్ మెటల్ అండ్ లిటరరీ సొసైటి, సక్చి.
ఖరగ్‌పూర్.	4 (ఏ. యమ్. (అండ్ పి. యమ్.)	మెసర్స్: యునైటెడ్ మెడికల్‌స్టోర్స్, కెమిస్ట్సు అండ్ డ్రగిస్ట్సు, యన్. టి. 155, రైల్వేమార్కెట్.

జమ్మివెంకట రమణయ్య అండ్ సన్స్
బ్రాంచీలు:
గుండా క్రిష్ణమూర్తి బిల్డింగ్, 17/329, నాగేశ

ఏదో అంతులేని ఆవేదనతో ఆక్సిలిరేటర్ గట్టిగా త్రొక్కాడు- కారు అనన్యమైన రోదతో బయలుదేరింది- కారు అతివేగంగా సాగిపోతుంది- ప్రసాద్ మనస్సు అంతకన్నా వేగంగా పరుగెత్తుతూంది- గాలి అతి వేగంగా వీచటంచేత చెట్లన్నీ భయంకర రాక్షసుల్లాతలలూపుతున్నాయి- తన ఆశయాన్ని తిరుగులేకుండ చేయుమని మైలోమీటర్ వైపు చూశాడు- నలుభై, యాభై మధ్యలోఉంది- ఏదో పిచ్చిగా రాధ...రాధ...అనుకొంటున్నాడు- జీవితంతో తానే సర్వము, విడని బంధము అనుకొన్న ఇల్లాలే ఇంతద్రోహంచేస్తే ఇక ఆధారమెక్కడ? రాధ తన జీవితంలో సంజెవెలుంగులు ప్రవరించ జేస్తుందనుకొన్నాడు- పెండ్లి అయినప్పుడు తన జీవితంలోని అంధకారము వల్ల బడి, చల్లనివెన్నెలతో నిండిపోయిందని అనుకొన్నాడు- కాని ఇప్పుడు అంతులేని ఆవేదనతో నతమతమవుతున్నాడు- తనకున్న చదువు సంస్కారాలను మిళితంచేసి విశాల దృష్టితో పరికిద్దామనుకున్నా చేయలేకపోతున్నాడు...

ప్రసాద్ ఎం-ఏ పాసయినాడు. ఆ రోజుల్లో చదువుకొన్నవాళ్ళు తక్కువ అవటంచేత ప్రసాద్ చాల గొప్పవాడని పించుకొన్నాడు- తన కున్న ప్రతిభవల్లనే చిన్నతనములోనే కలెక్టర్ అయ్యాడు. ఇక కలక్టర్ గారంటే స్త్రీ హృదయకవాటాలు తమంతటవే తెరుచుకొంటాయి- ఇక అందమైన రాధను వివాహమాడటం ఏమంత కష్టమైన కార్యమే కాకపోయింది- వివాహానికి ముందు రాధను కలిసికొన్నాడు-

"నన్ను వివాహమాడతావా?" అన్నాడు చిరునవ్వుతో ప్రసాద్...

'.....'

ప్రసాద్‌కు తెలుసు రాధ అంగీకరిస్తుందని-

"నన్ను ఎందుకు వివాహమాడుతున్నావు" అన్నాడు నూటిగా-

"వివాహము నీ మా జానికి పునాది..." అని ఏదో చెప్పబోయి మానుకుంది- కళాకారులకు, రసికులకు ఎంతకారడవి అయినా, గులాబీలు గుబాళిస్తున్న తోటలా కనిపిస్తాది- అందుచేతనే రాధ యాంత్రికంగా మాట్లాడినప్పటికీకూడ అతని కేదో అవ్యక్త మధురంగా కనిపించింది- ఆమె స్వరం కోకిల స్వరంలా వినిపించింది- ఆమెతో గడిపిన క్షణాలు గులాబీల క్షేత్రములో నున్నట్లు స్ఫురించాయి- ఆమె అప్పుడే వికసించిన కలువ పూవులా కన్పించింది.....

ప్రసాద్ రాధను వివాహం చేసుకొన్నాడు- అతనికి రాధతో గడిపిన దినాలు మరువరానివి- దినాలు క్షణాలలాను గడిచిపోతున్నాయ్- రాధయాంత్రికంగాలేని చిరునవ్వుతో భర్తకు సేవచేసేది-

"రాధ – సినిమాకు వెళ్దామా?"

"మీరు వెళ్ళిరండి"

"కాఫీ త్రాగావా?"

"ఊ!"

ఎంతసేపూ రాధ అడిగిన దానికి ఒక్కమాటలో సమాధానమిచ్చేది- ఏనాడు కూడ పెద్దసంభాషణ వివాహమైన యీ 5 సంవత్సరంలోను చేయలేదు- ప్రసాద్ ఆమెయొక్క నైజాన్ని చూసిజాలిపడేవాడు- ఎంత నిరాడంబర జీవితాన్ని కొనసాగిస్తున్నది! ఎంత మిత భాషిణి!

తనస్నేహితులువస్తే చిరునవ్వుతో తన భార్య వారిని అభినందించాలి- వారికి తన స్వహస్తాలతో కాఫీ అందించాలి- యిది ప్రసాద్ యొక్క కోరిక- రాధ తన కార్యక్రమాన్ని భర్త యొక్క ఇష్టప్రకారము కొనసాగిస్తుంది. భర్త స్నేహితులు వస్తే చిరునవ్వులతో ఆహ్వానించేది- నిజానికి ఆమె చిరునవ్వులన్నీ తిరిగిచ్చాయలు గోదరి వారికి ఉంటాయి- జీవితం అసాధారణమైన అధోగతి పాలైనప్పుడు కవ్వినా- ఏడ్చినా ఒకే లాగుంటాయి- దానికి అర్థంలేదు, విభేదం అంతకూ లేదు- కాని రాధ యాంత్రికమైన దుర్భర జీవితాన్ని ఎందుకు గడుపుతూంది? అనే విషయాన్ని గూర్చి ఎప్పుడూ ప్రసాద్ తలంచక లేదు. రాధ ఇద్దరు బిడ్డల తల్లి నేడు. ఏదోఅంతులేని ఆవేదనతో తనగృహ విధులనుదక్కబెట్టుకొని పోతున్నది-

"రాధ! నేడు నీకు ఇద్దరు పిల్లలున్నారు గదా– ఎండుకు ఇంకా పిస్గుతో ఉన్నట్టు కనిపిస్తున్నావు" అన్నాడు ప్రసాద్ భోజనం చేస్తూ.

... ...

ఈసారి ఆమెయొక్క మౌనాన్ని భరించలేకపోయాడు- రాధను వివాహమాడి ఆమె ఆనందానికి అడ్డుతగిలాడా? తాను ఏ విషయములో కూడ రాధను బాధించలేదే? తన్ను ఎందుకు తన వాడినిగా చూడటంలేదు? వివిధ ఆలోచనా పరంపరలతో ప్రసాద్ కుమిలి పోయాడు- ఎన్నడూలేని బాధతో పైకిచూచాడు- హృదయము ఎందుచేతనో బరువు ఎక్కింది- రాధ లోపలికి రాగానే చిరునవ్వుతో పలుకరించాడు- ఆమె కూడా చిరునవ్వుతో చూచింది- తన అనుమానం కేవలం నిరాధారమైనది అనుకొన్నాడు- యథాప్రకారం జీవితము కొనసాగిస్తున్నాడు- రాధ రమ్మంటే వచ్చి ఏమి కావాలి? అని మర్యాదగా అడిగేది- దనువుగా ప్రవర్తించే నైజంలేదని చివరకు ప్రసాద్ భావించాడు- తన హృదయం కొంత తేలికయింది- ఆడదానికి స్వార్థరహితంగా ప్రేమించే హృదయం కన్న కావలసిందేముంది? తాను తన భార్యకై హృదయకుసుమాన్ని ఆనందంగా అందించాడు- ప్రేమించాడు- ప్రేమిస్తున్నాడు- సృష్టియావత్తు తనవనినక్రియగా చేసుకొని పోతున్నది- ఎప్పటిలాగు చంద్రుడుదయించాడు- తన చల్లని వెన్నెలతో లోకాన్ని మైమరపిస్తున్నాడు- ప్రసాద్ గదిలోకి నెమ్మదిగా ప్రవేశించాడు- రాధ ఇద్దరుపిల్లలతో నిద్రలో మునిగిఉంది ఉలుసుపోకే నెమ్మదిగా డ్రాయరు తెరిచాడు- ఒక పాత కవరు కనిపించింది- దానినిఈమధ్య ఎవరూ చూచినట్లులేదు- నెమ్మదిగా విప్పిచూచాడు చూడగానే తన ముఖ కవళికలు మారిపోయినాయి- చల్లని వెన్నెల్లో పొందిన అనుభూతి అంతా మారిపోయింది అప్పుడే తేలికపడిన హృదయము మరల అంధకార బంధురమయింది- భూమి గిరగిర తిరిగినట్లు అయింది- నెమ్మదిగా ఉత్తరం చదవడం మొదలుపెట్టాడు-

'ప్రియమైన రాధా, నేను నిజముగా ఎంత అదృష్టవంతుణ్ణి" నీ లాంటి సౌందర్యము, చేశాభిమానం...గల వనిత హృదయకుసుమం నాకర్షించిందంటే... నీ పేరు ఎంత మధురమైనదో గదా... వికసించిన గులాబీలు, చెట్లు ఆకులమీది తుషార బిందువులు గుర్తుకు రావూ!! మొన్న రాత్రి నీవు వల్కిన తీయని మాటలు ఇంకా నా కర్ణాలలో ప్రతిధ్వనిస్తున్నాయి సంగీత ధ్వనుల్లాగ నా మనసును ఆహ్లాదపరుస్తున్నాయి- నీ ఆదర్శాలు ఎంత గొప్పవి రాధా! నీతో, ఆనందంగా ప్రకృతి బంధనములను తెంచుకొని జత విడని జోడుగా కలిసిపోవాలనుకోని క్షణాలు లేవు- ఇంతకన్నా ఇంతకన్నా ఏమని వ్రాయనూ...

నీ రాజా

8-6-1995

ప్రసాద్ ముఖము వివర్ణమయింది- అయితే, రాధ ఇంతవరకు చూపినదంతా కపటప్రేమయేనా? భార్య కావటంచేత తన శరీరాన్ని మాత్రము యాంత్రికంగా అప్పగించింది. మనసు మాత్రము... ఆ రాజు ఎవరో? ఉత్తరము మరల చూచాడు- అది 8-6-1935 వ తేదీన వ్రాయబడింది- నెమ్మదిగా నిట్టూర్పు విడిచాడు- తన వివాహానికి ఒక సంవత్సరముముందు వ్రాశాడు నెమ్మదిగా ఉత్తరము మడిచి మునుపటి స్థానములోనే పెట్టివేశాడు-ఎన్నో అంతులేని ఆలోచనలతో నిండిపోయాడు- తాను మాత్రము వివాహానికి ముందు ఆ దేవకితో...అబ్బా!! అదంతా ఒక పీడకల- తానెంత దుర్మార్గుడయినా, తన భార్య సద్గుణరాశి కావాలని కోరుకుంటాడు మానవుడు- భార్యయొక్క ప్రవర్తన అనుమానం కలిగిస్తేమాత్రము సహించలేడు- కాని ప్రసాద్ చదువు, సంస్కారం కలవాడవటంచేత, విశాల దృష్టితోనే యోచించాడు వివాహానికి ముందు జరిగిన సంఘటనకు తాను బాధ్యుడు కాడని భావించాడు. కలతగా నిద్రపోయాడు

ఉదయం కాగానే రాధ కాఫీ తీసికొని వచ్చింది. ఎప్పటిలాగు ప్రసాద్ చిరునవ్వు నవ్వాడు. ఆమె కాఫీఅక్కడనేఉంచివెళ్ళిపోయింది. పైకి ఆదర్శదంపతుల్లా కాలము గడుపుతున్నారు. కాని ప్రసాద్ హృదయంలో అగ్నిపర్వతాలు బ్రద్దలవుతున్నాయి, అగ్నిజ్వాలలు రగులుకొంటున్నాయి: రాధయొక్క పూర్వజీవితంగూర్చి తెలిసికొందామనుకొన్నాడు. మరల రాత్రిరానే వచ్చింది. రాధను దగ్గరకు పిలిచాడు. డాబామీద ఇద్దరూ కూర్చున్నారు. చంద్రుడు మేఘాలతో దోబూచులాడుతున్నాడు. కొంతసేపు కొండల్ని కరిగించే వెన్నెల- కొంతసేపు చీకటి వస్తూంది. చాలసేపు ఇద్దరూ మౌనంగా గడిపారు. ప్రసాద్ ఏమని సంభాషణ మొదలు పెడదామా? అని ఆలోచిస్తున్నాడు.

"చూడు రాధా! ఈలాంటి పుంజీభవించిన శరదృతు చంద్రికల్లో నేనొకసారి దేవకి అనేఅమ్మాయితో. అంటూ రాధ ముఖకవళికలు గమనించాడు. ఆమెలోని ఆందోళన, ఆవేశము అణుమాత్రము గోచరంకాలేదు. స్త్రీ సహజమైన అసూయలు ఆమెలోలేవు. ఆనాటి సంఘటనగూర్చి పూర్తిగా వినాలనే శ్రద్ధకూడ చూపించలేదు. ప్రసాద్ నిరాశ చెందాడు. మొదలు పెట్టటంచేత తన వాక్యాన్ని ముగించాడు. దేవకి అనే అమ్మాయితో స్నేహం చేశానని అది విఫలమయిందని క్లుప్తంగా వివరించాడు.

"చూడు రాధా! అదంతా వివాహానికి ముందు జరిగిన సంగతి కాని నేడు నిన్నుమనసారప్రేమిస్తున్నాను. నేను నీభర్తనే కాకుండా ప్రాణస్నేహితుణ్ణికూడ. అందుచేత నా రహస్యాన్ని నీకుచెప్పకుండా ఉండలేకపోతున్నాను. నన్నుకూడ నీవు ప్రాణస్నేహితునిగా చూస్తున్నావని నాగట్టి నమ్మకం..." అని గాలికి కదులుతున్న ఆమె కురులను స్పృశించాడు. ఆమె మౌనం వహించింది. తనయొక్క గాథనుకూడ తప్పక వివరిస్తుందనే ఆశ పూర్తిగా విఫలమయింది. రాధయొక్క చరిత్రను తెలిసికోలేకపోయాడు. నిరాశగా కళ్ళు మూశాడు- రాధ తలగడ మంచి నీళ్ళు అక్కడపెట్టి లోపలికి పోయి మేనువాల్చింది. ఆ రాజు ఎక్కడున్నాడో అని మనసు పరిపరి విధాల తల్లడిల్లింది. రాధ అతని మనస్సులో పెను తుపాను చెలరేగుతున్నట్లు తెలుసుకుందో లేదో, నిరంతరము భర్తకు సేవచేస్తూంది. ప్రసాదుకు రాధనుండి లభించేవి ఆదరణ ఆప్యాయత. దానితో అతను నిత్య జీవితాన్ని వెళ్లబుచ్చుతున్నాడు.

ఆఫీసులోకూడ పనిచేయలేకపోతున్నాడు. ఒక్కరోజున లెక్కలేనన్ని డమీ ఆఫీషియల్ కాగితాలు టపాలో వచ్చాయి. అందులోఉన్న నీలము రంగు కవరు వింతగాతోశాడు. అది రాధకు వ్రాయబడిఉంది. అనుమానంతో అప్పటికే మలినమయిపోయి నెమ్మదిగా ఉత్తరంచించాడు. చేతులు అప్రయత్నంగా వణుకుతున్నాయి. నెమ్మదిగా చదవడం మొదలుపెట్టాడు.

"నా రాధా!

నాదేశము తర్వాత నాకు కావలసి వారు ఈ లోకములో నీవేకదా! నీ దగ్గరనుండివెళ్ళి 40 గంటలయిన ప్పటికి ఒకయుగంగడిచినట్లుంది..." ఉత్తరము పూర్తిగా చదువనేకపోయాడు. మనస్సులో ఆగ్రహం కట్లు తెంచుకొని ప్రవహించింది. ఇద్దరు పిల్లలకు తల్లి అయికూడ ఇంకా ప్రణయజీవన మేనా? ఎంతకపటంగా ఎంత అమాయక జీవినిలా ప్రవర్తించింది. 40 గంటల క్రితంకూడ కలిసికొని మాట్లాడిందట... ఈనీచురాలు తన యింటలో ఒక్క నిముషంకూడ ఉండటానికి వీల్లేదు అంతులేని ఆవేదనతో ఆక్సిలిరేటర్ గట్టిగా త్రొక్కాడు కారు వేగంకన్నా ప్రసాద్ మనస్సు వేగంగా పరుగెత్తుతూంది. గాలి భయంకరంగా వీస్తూంది... ... కారు ఒక్క ఊపుతో ధూళి లేపుతూ ఇంటిముందు ఆగింది- రాధ బయట వరండాలోకి వచ్చి చూచింది ప్రసాద్ ఆమెను ఆవేశంతో చూచాడు. పైకి దేవతలా కనుపిస్తున్న రక్కసి అనుకొన్నాడు- రాధ ఇచ్చిన కాఫీ కప్పును చేతితో అవతలకు విసిరికొట్టాడు- అది ముక్కముక్కలుగా పగలింది-

"రాధా! నీవు ఇంతటి అపోగురాలవని నాకు తెలుసు- కాని నీవు వివాహమైన తర్వాతనైనా మంచి జీవితాన్ని గడుపుతావనుకొన్నాను-

(శేష పేజి చదువుము)

నన్ను మలచిన పుస్తకాలు

యీలాంటివెన్నో బుద్ధిజెప్పాయి. చుట్టుప్రక్కలనున్నవన్నీ నిరాశాయించుకుంటూ నాటి ప్రభావంక్రింద మానవుడు మనుగడ సాగిస్తాడు. అందువల్ల మనం ఏం చేసినా, చెయ్యగలిగినా, చెయ్యలేకపోయినా అందుకు వ్యక్తి చాధ్యత బహుపరిమితమైనది- ప్రధానంగా మనల్ని నడిపేవి పరిస్థితులే. అటు మహర్షులుగానీ, యిటు మన్మార్గులుగానీ, యీ పరిస్థితులలోంచే పుట్టుకొస్తారు. వీటి వల్లనే రూపొందుతారు. ఈ సత్యాన్ని మనము చర్చించగలగాలి- అపుడే, మనము, ఒకరినొకరు సమగ్రంగా అర్థం చేసుకోగలం. దాని ప్రభావం వల్లనే తోటివారిపై ప్రేమా, సానుభూతి చూపగలం. ఈ మహత్తర సత్యాన్ని యీ కళలో జ్వాలా జీవితం, మన హృదయాలకు హత్తుకునేలా చెబుతుంది.

ఈ పుస్తకాన్ని చదవనివారు తక్షణమే చదవాల్సిందని నా సలహా. మానవ మేధ సృష్టించగలిగిన మహత్తర కావ్యం, అమర గాథ రామాయణం గురించి ఇప్పుడు చెబుతా- రామాయణ మహాకావ్యం వాల్మీకియంలో నిరుపమానమైనది.

ఇతివృత్తం ఉదాత్తతనుతీసుకున్నా. పాత్రల వైవిధ్యాన్ని, ఆదర్శాల స్థాయినీ పరిశీలించినా, ప్రబోధ, శక్తిని పరిగణించినా ఇంకా ఏ దృష్టితో చూసినా ఇది ఉత్తమోత్తమ కావ్యాల శ్రేణిలో అగ్రగణ్యమైనది. దీనిలో ఏ భాగము తీసుకున్నా రసవంతంగానే ఉంటుంది. కానీ ఇంతటి బృహత్కథను చెప్పే యీ కావ్యంలో చిత్రణ ఆద్యంతం సర్వాంగ సుందరంగా, సమగ్రంగా ఉండదు. అందుకే భక్తి దృష్టితో దీనిని చేబట్టినవారు ఒక పద్ధతి ఏర్పరుచుకున్నారు. అదొక సంప్రదాయంగా నిలబిందికూడా. వారు కొన్ని కాండలనూ, సర్గలనూ మాత్రము ఏరుకుని, వాటిని నిత్యపారాయణం చేస్తారు, నారివారికి తోచినట్టు ఐహిక ఆముష్మిక నిర్వచనాలు చెప్పుకున్నారు-

వేలాది సంవత్సరాలుగా మానవుడు గడించిన అనుభవాన్ని కాచి వడబోసినట్టుగా, వాల్మీకి మహర్షి, ఇందులో అత్యంత రమణీయమైన వాక్యాలలో పొందుపరచి చెప్పాడు. మునిపల్లెలు అక్కడివారి కార్యకలాపాలు మొదలైనవాటిని గురించి చదువుతూంటే తన్మయులమైపోతాము. వాల్మీకి సౌందర్యాన్ని, ఆనందాన్ని మాత్రమే ఎక్కువ చూపాడు. ఆయన కావ్యంలోని సాంద్రారణ్యాలు, మహా పర్వతాలూ, నదులూ, మనల్ని ముగ్ధుల్ని చేస్తాయి. అక్కడ సంచరించడానికి మనకి భయం కలగదు. ఎందుకంటే, వాల్మీకి ఆ కీకారణ్యంలో చీకటి దారుల్ని, కంటక మార్గాలని: కొండంత ఎత్తునున్న, వృక్షాలనీ, నదులనూ ఎంత సమగ్రంగా వర్ణించినా వాటిలో క్రూరమృగాలు ఒకదానితో ఒకటి పోరాడుకుంటూ సాగించే మారణ కాండను ఆయన చూపలేదు. సర్పాలవంటి విషకీటకాల క్రౌర్యాన్ని వాటి కాటు వల్ల కలిగే బాధనూభీకరంగామనకిచెప్పడు వాటివల్ల వాటిల్లే వ్యాధుల్నీ వైకల్యాన్నీ ఘోరంగా వర్ణించలేదు. ప్రకృతిశక్తులు విజృంభించి సాగించే విధ్వంసకాండను చూపలేదు.

ఒక్క అయోధ్యకాండ చివరి సర్గంలో మాత్రం ఈవిధమైన వర్ణన కొంతకనబడుతుంది. భరతుని ఘోరాలకు తాళలేక కాండకు ఋషులు తమ ఆశ్రమాలను వదలి అన్యప్రాంతాలకు వలస పోయే ఘట్టం అది. అక్కడ వారు సీతారాములక్ష్మణులనుకూడా తమతోనచ్చివేయుడని ఆహ్వానిస్తారు గానీ వారందుకంగీకరించరు.

అదొక రమణీయమైన ప్రపంచం. ఊహిస్తే కన్నులపండువయిన చిత్రం. అక్కడ ఉండి మసలాలన్న కోరికలూరించే మనోహరమైన లోకం. అక్కడ గురుశిష్యులు నిర్మల తటాకాలలో స్నానానుష్ఠానాలు నెరవేర్చుకుంటూ శాస్త్రకంఠాలతో అతిలోకమనోహరంగా వేదాలను గానం చేస్తుంటే, ఆ సంగీత తరంగాలు పరిసర పర్వతశ్రేణి శిఖరాలను స్పృశించి మధుర తరంగాలుగా తిరిగివస్తాయి. వన దేవతలు ముగ్ధులై వాటి నాలకిస్తుంటారు. ఏ శక్తి భగ్నం చెయ్యలేని ఆ ప్రశాంత వాతావరణాన్ని ఊహించుకుంటూ ఉంటే, నేనక్కడి ధన్యజీవుల్లో ఏనొకరుగా బోధిస్తానో, ఏ శిష్యుడుగా అభ్యసిస్తానో వారిలో ఒకడుగా, ఆ చిత్రంలో భాగంగా ఉండిపోయేందుకు, ఉవ్విళ్ళూరేవాడిని.

రామాయణ మహాకావ్యము మనకు ప్రసాదించిన అసంఖ్యాక వర్ణాలలో ఉత్తమోత్తమమైనది. ఉద్వేగుల ఈ కావ్యం ప్రబోధాలలో ధర్మనిరతి అతి ఉదాత్తమైనది; ప్రధానమయినది- ధర్మపరిపాలనకై సర్వమూ సంతోషంగా భక్తిప్రపత్తులతో త్యాగంచెయ్యాలి. శ్రీరాముడదే చేశాడు, తండ్రి వాగ్దానం నిలబడుకోసం ఒకసారి, తన మాటపేరిట మరొకసారి రాముడు కోసల సింహాసనాన్ని త్యాగం చేశాడు- లోలిసారి ఇది అయోధ్యలో జరిగింది- ఆనాడు సాక్షాత్తు తండ్రే అతనికి సింహాసనం అందంచబోయాడు- ఆ తరువాత అడవులకు వెళ్ళిన తరువాత చిత్రకూటానికి భరతుడు వచ్చి మోకరిల్లి, రాజ్యం స్వీకరించవలసిందని అర్థించాడు- శ్రీరాముడు ఈ రెండు అభ్యర్థనలనూ అంగీకరించక, రాజ్యాన్ని త్యాగం చేసిన ఈ ఘట్టాలలో ప్రతి శ్లోకం అతి ఉదాత్తంగా ఉంటుంది- ముఖ్యముగా చిత్రకూటం వద్ద రామభరతుల సంవాదం అమూల్యమయిన మణి- దేవతలలోకూడా ఇంతటి ఉత్తమ లక్షణలక్షితమైన సంవాదం బహు అరుదు- కౌబోలు ముక్కోటి దేవతలూ ఆ క్షణాన ఆ ముహూర్తరసన్నివేశాన్ని తిలకించడానికి, వారి సంవాదం ఆలకించడానికి దివినుండి భువికి దిగి వచ్చారు.

వాదించి వాదించి భరతుడు అలసిపోయి, నోట మాటరాక నిర్విణ్ణుడై రాముని ఆనకు తలవంచాడు- అయినా అంతరంగంలో అన్నగారి వాదం అతనికి నచ్చలేదనే అనిపిస్తుంది- లక్ష్మణుడు కూడా ఆ వాదం ఆమోదించలేదు- రాముని తరువాత అంతటి మహనీయులు అయిన భరత లక్ష్మణులకు ఆపాటి ధర్మం తెలీకపోయిందా? విధ్యుక్త ధర్మపరిపాలన ఆవశ్యకతను అర్థం చేసుకోలేకపోయారా! ... ... వాళ్లేకాదు, ఆఖరికి వసిష్ఠ మహర్షికూడా ఈ ధర్మ రహస్యాన్ని అవగతము చేసుకోలేకపోయినట్లు కనబడుతాడు నేనిక్కడ మొండిగా సిద్ధాంతాలేవో వల్లిస్తున్నానను కోవద్దు గానీ, గౌరవ పురస్సరంగానే ఒక సంగతి చెప్పదలచుకున్నాను- నాల్మీకి ఈ ముగ్ధురినీ, విచ్ఛిన్నంగానే ఇలా దూషించిందించాడు- వీళ్ళ ప్రక్కన ఈ కథా నాయకుడు శ్రీరాముడు ఆదర్శపురుషుడుగా వెలుగొందడానికి వాదం జరుగుతుంది- అనితర సాధ్యమయిన మహోన్నత స్థానములో నిలచి లోకారాధ్యుడు కావడానికి దోహదం జరుగుతుంది.

అదే కవి భావం.

వారఫలములు

శ్రీమదాచార్య రఘునాథ చక్రవర్తి

4-8-1957 ఆదివారము నుంచి 10-8-57 శనివారము వరకు

గ్రహగతి: మేషములో కేతువు - కర్కటకములో రవి - సింహంలో కుజ, శుక్ర, బుధులు - కన్యలో గురుడు - తులలో రాహువు - వృశ్చికములో శని - వృశ్చిక, ధను, మకరములలో చంద్రుడును సంచరించెదరు.

మేషం:

అశ్విని, భరణి, కృత్తిక 1 పాదము

ఈ వారము వ్యయముతో ప్రారంభమై లాభముతో అంతమవుతుంది. లోకుల చూపులో చులకనయగుట, వైకల్యము ద్విగుణీకృత భయము, ద్విగుణీకృత దుఃఖము, దరిద్రదశ సంభవించగలవు ఇట్లున్నా సుఖము ఎడతెగకుండా ఉంటుంది. 9,10 తేదీలు మంచివి. అశ్విని- వైద్య, జ్యోతిష ప్రసంగం. 6 బంధుదర్శనము, అప్రియవార్తా శ్రవణము 7 ఇష్టమిత్రగోష్ఠి, మనోవైకల్యము భరణి- మిత్రజనవశకార్యానుకూలత 7 బంధుదర్శనము, చంచల మనస్సు, ఇష్టమిత్రగోష్ఠి, మందబుద్ధి. కృత్తిక- యత్నీకృత కార్యదీక్ష 7 బంధుదర్శనము, చపలత్వము 8 ఇష్టమిత్రగోష్ఠి, చంచల మనస్సు.

వృషభం:

కృత్తిక 2, 3, 4 పాదములు, రోహిణి, మృగశిర 1, 2 పా.

ఈ వారం లాభముతో పారంభమయి వ్యాకులత్వముతో అంతమగును. శుభయోగము ఇనుమడించియుంటుంది. సంపద్యోగముకూడా ఇనుమడించియుంటుంది. సుఖము అవిచ్ఛిన్నముగాఉంటుంది. కాని క్లేశము, దండుగలు, శత్రుభీతి సంప్రాప్తమవుతవి. 4 5 తేదీలు మంచివి. రోహిణి- వ్యాపారాది ఉద్యోగమూలక ధనలాభము. 8 బంధుదర్శనము, మృదుమధురపదార్థ భక్షణము. ఇష్టమిత్రగోష్ఠి, శరీర పీడ. మృగశిర- స్వాధికారాభివృద్ధి. 4 ఇష్టమిత్రగోష్ఠి, అరణ్యవస్త్రప్రాప్తి 8 బంధుదర్శనము, దూరవార్తాశ్రవణము 9 ఇష్టమిత్రగోష్ఠి, స్త్రీ నల్లాపము.

మిధునం:

మృగశిర 3, 4 పాదములు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పా.

ఈవారమధనప్రాప్తితో ప్రారంభమయి వ్యయముతో అంతమవుతుంది. సుఖము త్రిగుణీకృతముగా ఉంటుంది. లాభము ఎడతెగకుండా ఉంటుంది. కాని వ్యయము ఇనుమడించియుంటుంది. భీతి, హాని సంభవించగలవు 4, 5, 6, 7 తేదీలు మంచివి. ఆర్ద్ర- ప్రయత్నముతో కార్యసాధనము 4 బంధుదర్శనము, ధనవ్యవహారములో ఆలోచన 9 బంధుదర్శనము, నాట్యదర్శనము, ఇష్టమిత్రగోష్ఠి, ఉల్లాసము. పునర్వసు- వందకులైన మిత్రులవల్ల మోసము. 5 ఇష్టమిత్రగోష్ఠి, కామచింత. 9 బంధుదర్శనము, జ్యోతిష విద్యా పరిసంగము 10 ఇష్టమిత్రగోష్ఠి, వినోదక్రీడాసక్తి.

కర్కటకము:

పునర్వసు 4 వ పాదము, పుష్యమి, ఆశ్లేష.

ఈ వారము నష్టముతో ప్రారంభమయి లాభముతో అంతమవుతుంది. అదృష్టయోగము గల కాలము. లాభము ఎడతెగకుండాఉంటుంది. కాని స్థాన చలన లక్షణములున్నవి. వ్యయము ఎడతెగకుండాఉంటుంది. కలహము, ఆపద అనే పీడలుంటవి- 4, 5 లు తప్ప అన్ని తేదీలూ మంచివే. పుష్యమి- విచిత్రవస్తులాభము 5 బంధుదర్శనము, పుణ్యకర్మాచరణ 10 బంధుదర్శనము, ధనలాభము, ఇష్టమిత్రగోష్ఠి. స్వేచ్ఛా విహారము. ఆశ్లేష- మనస్సున కధైర్యము 6 బంధుదర్శనము, కృషి విషయమై ఆలోచన, ఇష్టమిత్రగోష్ఠి, స్వకార్యానుకూల్యము 10 బంధుదర్శనము, ధనలాభము.

సింహం:

మఘ, పుబ్బ, ఉత్తర 1 పాదము.

ఈ వారము ఆనారోగ్యముతో ప్రారంభించి ధనప్రాప్తితో అంతమవుతుంది. ఆరోగ్య మొకవంక, అనారోగ్య మొకవంక ఉంటవి. సౌఖ్యము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. లాభము ఎడతెగకుండా ఉంటుంది. కాని కలహము, నిర్బంధ పరిస్థితి, విడువని వ్యయము, ఖేదము సంప్రాప్తమవుతవి 9, 10 తేదీలు మంచివి. మఘ- క్రియ వికృతి మూలక ధనలాభము 6 బంధుదర్శనము, అధిక వ్యయము 7 ఇష్టమిత్రగోష్ఠి, కలనివచ్చిన పని చెడుట. పుబ్బ- నూతన వ్యాపార ప్రయత్నము 7 బంధుదర్శనము, పుణ్యకర్మాచరణ, ఇష్టమిత్రగోష్ఠి, ఆశాభంగము. ఉత్తర- నూతనకార్యారంభము 7 బంధుదర్శనము, సాధుజన సందర్శనము, ఇష్టమిత్రగోష్ఠి, స్త్రీ వివాదం.

కన్య:

ఉత్తర 2, 3, 4 పాదములు, హస్త, చిత్త 1, 2 పాదములు.

ఈవారము లాభముతో ప్రారంభమయి నష్టముతో అంతమవుతుంది. ఐశ్వర్యప్రదమైనకాలము. సంపద్యోగము కొనసాగుతుంది- ఆరోగ్యము బాగానేఉంటుంది- కాని మధ్య మధ్య అనారోగ్య లక్షణములుఉంటూ ఉంటవి- కలహము, త్రిప్పట, హాని, సంతాపము సంప్రాప్తమవుతవి. 4,5, తేదీలు మంచివి. హస్త- యత్నీకృత కార్యసాధనము 8 బంధుదర్శనము, సత్కథాశ్రవణము. ఇష్టమిత్రగోష్ఠి, ఇతరుల వలన శ్రమ. చిత్త- నూతన కార్య నిర్మాణము 4 ఇష్టమిత్రగోష్ఠి, ఘనకార్య ప్రయత్నము. 8 బంధుదర్శనము, శుభవార్తాప్రసంగం. 9 ఇష్టమిత్రగోష్ఠి, శయ్యాభోగము.

తులం:

చిత్త 3, 4 పాదములు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదములు.

ఈవారము వ్యయముతో ప్రారంభమయి అనారోగ్యముతో అంతమవుతుంది. కార్యజయం ఇనుమడించియుంటుంది. సంతోషంకూడా ఇనుమడించియుంటుంది- కాని హాని వల్ల ఇనుమడించిన భయము, దుఃఖము మోపు అవుతవి 6, 7 తేదీలు మంచివి. స్వాతి- శత్రువులతో సంవాదము 4 బంధుదర్శనము, ధన నిక్కచ్చి 9 బంధుదర్శనము, వర్తకజన స్నేహము, ఇష్టమిత్రగోష్ఠి నిర్మల మనస్సు. విశాఖ- ఆకస్మిక ధనవ్యయము 5 ఇష్టమిత్రగోష్ఠి, మనఃకాఠిన్యము 9 బంధుదర్శనము, లాభకారులగు మనుష్యులతో మాట్లాడుట 10 ఇష్టమిత్రగోష్ఠి, కేళీవిలాసము.

వృశ్చికం:

విశాఖ 4 వ పాదము, అనూరాధ, జ్యేష్ఠ.

ఈవారము సుఖముతో ప్రారంభమయి లాభముతో అంతమవుతుంది. సంతోషప్రదమైన కాలము. ధనలాభము ఎడతెగకుండా ఉంటుంది శత్రువులు నశించిపోతారు- కాని ఆపద, అవమానము, ధన నష్టము, హాని, దరిద్రదశ సంభవించగలవు 9, 10 తేదీలు మంచివి. అనూరాధ- స్వస్త్రీ సౌఖ్యహాని. 5 బంధుదర్శనము, సుఖభోజనము- 10 బంధుదర్శనము, ధన లాభము. ఇష్టమిత్రగోష్ఠి, కేళీలోలత్వము. జ్యేష్ఠ- ప్రాణమిత్ర వైషమ్యము 6 బంధుదర్శనము, అన్యకులజులతో పరిచయము, ఇష్టమిత్రగోష్ఠి, ఉత్సాహము 10 బంధుదర్శనము, ధనలాభము.

ధనుస్సు:

మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పాదము.

ఈవారం వ్యయముతో ప్రారంభమయి వ్యయముతో అంతమవుతుంది. ఆరోగ్యము, క్లేశము, కార్యవిఘ్నములు, ధన వ్యయము, శోకము, నష్టము సంభవించుతవి- ఇట్లున్నా స్త్రీలాభము ఘనగూడుతుంది- లాభముకూడా ఎడతెగకుండా ఉంటుంది. 6, 7 తేదీలు మంచివి. మూల- దుష్టవార్తా శ్రవణము 6 బంధుదర్శనము, అమితాహార భక్షణము 7 ఇష్టమిత్రగోష్ఠి, బద్ధకము. పూర్వాషాఢ- రాజకీయ వ్యవహార జయము 7 బంధుదర్శనం, భోజనము వల్ల నీరసము, ఇష్టమిత్రగోష్ఠి, మత్తు. ఉత్తరాషాఢ- రాజకీయ వ్యవహార జయము 7 బంధుదర్శనము, విచిత్రవస్తుసందర్శనము, ఇష్టమిత్రగోష్ఠి, చోరభీతి.

మకరం:

ఉత్తరాషాఢ 2, 3, 4 పాదములు, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదములు.

ఈ వారము ప్రమోదముతో ప్రారంభమయి సుఖాంతమవుతుంది- సంతోష ప్రదమైన కాలము- సంతాన శ్రేయస్సు ఇనుమడించియుంటుంది. లాభము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. కాని [illegible] డరిచిన భయము, [illegible] గలవు [illegible] తేదీలు మంచివి. శ్రవణము [illegible] కాంతాభీష్ట [illegible] 8 బంధుదర్శనము, దూరవార్తా శ్రవణము, ఇష్టమిత్రగోష్ఠి, శరీర శ్రమ. ధనిష్ఠ- సంగీత సాహిత్య [illegible] పనుల యందాసక్తి 4 ఇష్టమిత్రగోష్ఠి, వింతవార్తలను వినుట. 8 బంధుదర్శనము, సంఘములో పారవము 9 ఇష్టమిత్రగోష్ఠి, స్త్రీ వస్త్రధారణ.

కుంభం:

ధనిష్ఠ 3, 4 పాదములు, శతభిషం, పూర

అణుశక్తితో నడిచే తొలి వాణిజ్య నౌక

[illegible]లో ప్రయాణం చేయనున్నది

వాషింగ్టన్, ఆగస్టు 3

ప్రపంచంలో అణుశక్తితో నడిచే తొలి వాణిజ్య వస్తు వాహక నౌకను నిర్మించటానికి తయారుచేసిన పథకాలను ప్రైవేటు నౌకా నిర్మాణసంస్థల తాలూకు ప్రతినిధులు దాదాపు 300 మంది చూచారు. ప్రెసిడెంటు ఐసెన్ హోవర్ "అణుశక్తి శాంతికాల ప్రయోజనాల" కార్యక్రమంలో భాగముగా ఈ నౌకను 1959 లో జల ప్రవేశం చేయించటానికి నిర్ణయించారు.

ప్రయాణికులను, వ్యాపార సరుకులను చేరవేసేటందుకు పనికివచ్చే ఈ నౌకను అమెరికా అణుశక్తికమిషన్, అమెరికా నౌకా నిర్వహణ శాఖల సంయుక్త ఆధ్వర్యాన నిర్మిస్తున్నారు. దీనికి 42.5 మిలియన్లు ఖర్చు అవుతుంది.

ఈ నౌకకు వచ్చే వసంత ఋతువులో వెన్నుదూలం అమర్చటం జరుగుతుందని 1960 నాటికి ఇది సముద్రాలలో ప్రయాణం చేస్తుందని అమెరికా వాణిజ్యశాఖలో నౌకాశాఖ నిర్వాహకుడు క్లారెన్సు జి. మోర్సు అన్నారు.

"అణుశక్తిని ఈ రకమైన శాంతియుత కార్యానికి ఉపయోగించటం వల్ల అమెరికా నౌకానిర్మాణసంస్థలు-నిజానికి మొత్తం ప్రపంచం కూడా-ఇటువంటి నౌకను నిర్మించాలంటూ మొదట సూచించిన ప్రెసిడెంటుఐసెన్ హోవర్ దూరదృష్టినీ, దీని నిర్మాణానికి చట్టంచేసే నిధులను కేటాయించిన కాంగ్రెసు నాయకుల దూరదృష్టినీ త్వరలోనే గుర్తించగల రోజు వస్తుంది" అని ఆయన తెలిపారు.

ఈ నౌక 21,840 టన్నుల బరువు మోస్తుంది. 587 అడుగులు కొలత ఉంటుంది. ఇది 20-25 నాట్లవేగంతో ప్రయాణం చేస్తుంది.

ఈ నౌకకు జలయాన వ్యాసార్థం (కూయిజింగ్ రేడియస్) 350,000 మైళ్ళు ఉంటుంది. మామూలు నౌకలకు 13,000 మైళ్ళే. ఒకసారి నింపితే మళ్ళా 3 సంవత్సరాల దాకా దీనిని నింపనక్కర్లేదు. దీని నమూనా తయారు చేసినవారు ఈ విషయం తెలిపారు.

ప్రస్తుత ఆలోచనల ప్రకారం ఈ నౌకకు 30 ప్రయాణికుల గదులు ఉంటవి. మూడు డెక్కులు ఉంటవి. దాని నడిమి [illegible] ఇద్దరు పాడ్యులు విభజించి ఉంటుంది. 65 సరుకుల గదులు ఉంటవి. ఒక ఇంజను గది, అణుశక్తి ఉత్పాదక యంత్రపు గది ఉంటవి.

ఇది కూడా మామూలు నౌకలలాగానే పనిచేస్తుంది. మామూలు రేవులు వగైరా వసతులే దీనికి పనికి వస్తవి. ధార్మిక శక్తిగల అణుపిప్పిని ప్రయాణం చేసేటప్పుడు గాలిలోకి గాని, నీటిలోకిగాని విడువదని దాని నిర్మాతలు అంటున్నారు. ఈతుక్కును నిల్వచేసి 50 రోజులకొకసారి దేశంలోని ఓడరేవులలో అనుమతించిన విధంగా తీసివేస్తారు.

ఈ నౌకకు అత్యవసర పరిస్థితికి ఉపయోగపడే సహాయకశక్తి ఉత్పాదక యంత్రాన్ని కూడా అమర్చుతారు.

భారత అణుశక్తి కార్యక్రమం

బ్రిటిష్ సహాయం

లండన్, ఆగస్టు 3

ట్రాంబే (బొంబాయి) వద్దగల అణురియాక్టరుకు అవసరమైన ఇంధనం సమకూడటంలో బ్రిటన్ అణుశక్తి సంస్థ ఇచ్చిన సలహాకు సహాయానికి, ఇండియాకు అణుపరిశోధన కార్యక్రమానికి అవసరమైన పదార్థాలు దానికి లభించటంలో బ్రిటిష్ సంస్థ చేసిన సహాయానికినీ, భారతప్రభుత్వం కృతజ్ఞతల తెలిపింది. ఇండియాలో ఒక రేడియో కెమికల్ లేబొరేటరీని నెలకొల్పటంలో సహాయపడటానికై, బ్రిటిష్ అణుశక్తి సంస్థ, హార్వెల్ వద్దగల అణుశక్తి పరిశోధన కేంద్రాన్నుంచి ఒక శాస్త్రవేత్తనుకూడ పంపియున్నది.

భారత అణుశక్తి కార్యక్రమం

బ్రిటిష్ సహాయం

లండన్, ఆగస్టు 3

ట్రాంబే (బొంబాయి) వద్దగల అణురియాక్టరుకు అవసరమైనఇంధనం సమకూడటంలో బ్రిటన్ అణుశక్తి సంస్థ ఇచ్చిన సలహాకు సహాయానికి, ఇండియాకు అణుపరిశోధన కార్యక్రమానికి అవసరమైన పదార్థాలు దానికి లభించటంలో బ్రిటిష్ సంస్థ చేసిన సహాయానికినీ, భారతప్రభుత్వం కృతజ్ఞతల తెలిపింది. ఇండియాలో ఒక రేడియో కెమికల్ లేబొరేటరీని నెలకొల్పటంలో సహాయపడటానికై, బ్రిటిష్ అణుశక్తి సంస్థ, హార్వెల్ వద్దగల అణుశక్తి పరిశోధన కేంద్రాన్నుంచి ఒక శాస్త్రవేత్తనుకూడ పంపియున్నది.

పార్లమెంటులో ప్రశ్నోత్తరాలు:-

మోటారు కార్మికులకు శాసన నిర్మాణం

న్యూఢిల్లీ, ఆగస్టు 3

మోటారు కార్మికులకు సంబంధించిన చిత్తు శాసనాన్ని ఖరారు చేయడానికి భారత ప్రభుత్వం ఒక త్రైపాక్షిక ప్రతినిధుల సంఘాన్ని నెలకొల్పినదని కేంద్ర కార్మిక ఉపమంత్రి శ్రీ అబీద్ అలీ ఇటీవల లోకసభలో శ్రీ వాసుదేవన్ నాయర్ ప్రశ్నకు చెప్పిన సమాధానంలో వెల్లడించారు.

మోటారు కార్మికులకు సంబంధించిన శాసనాన్ని తయారుచేసే సందర్భంలో చిత్తు ప్రతిపాదనలను, వాటిపై వచ్చిన విమర్శలను పరిశీలించి ప్రభుత్వానికి సిఫారసులు చేయడానికి ఈ సంఘం నెలకొల్పబడినదనీ యీకమిటీ మూడు నెలల్లో నివేదికను అందజేయగలదనీ శ్రీ అబీద్ అలీ చెప్పారు.

గృహాల నిర్మాణానికి ప్రభుత్వోద్యోగులకు అడ్వాన్సులు

1956-లో పునరుద్ధరించబడిన ప్రభుత్వోద్యోగుల గృహ నిర్మాణ సహాయ పథకం క్రింద 1957 జూలై 26 వరకు 6.28 లక్షల గూపాయలు మంజూరు చేయబడినవనీ, ఆ మొత్తం 42 మంది ప్రభుత్వోద్యోగులకు యివ్వబడినదనీ కేంద్ర వర్కుస్, గృహ నిర్మాణాల, సప్లయిల శాఖ ఉపమంత్రి శ్రీ అనిల్ కె. చందా నేడు లోకసభలో వెల్లడించారు.

నంగల్ ఎరువుల ఫ్యాక్టరీ పురోగతి

నంగల్‌లో నెలకొల్పబడనున్న ఎరువుల ఫ్యాక్టరీకి యంత్రాలను సరఫరా చేసే దేశాలకు వాయిదాల పద్ధతిని సొమ్ము చెల్లించే షరతులను గురించి రాయబారం జరుగనున్నదని కేంద్ర వాణిజ్య, పారిశ్రామిక శాఖ ఉపమంత్రి, శ్రీ సతీశ్ చంద్ర యీవాళ లోకసభలో శ్రీ మొరార్కా అడిగిన ఒక ప్రశ్నకు జవాబు చెప్పారు.

విదేశాలలో భారతదేశపు సరుకులకు ప్రచారం

భారతదేశపు సరుకుల గిడ్డంగి ప్రదర్శనా కేంద్రం సింగపూర్‌లో నెలకొల్ప తలపెట్టబడిందని కేంద్ర వాణిజ్య, పారిశ్రామిక శాఖ ఉపమంత్రి, శ్రీ సతీశ్ చంద్ర యీవాళ లోకసభలో శ్రీ విభూతి మిశ్రా అడిగిన ఒక ప్రశ్నకు జవాబులు చెప్పారు.

భారతదేశంలో ఉత్పత్తి అయ్యే సరుకులకు విదేశాలలో ప్రచారంచేసే నిమిత్తం కేంద్ర వాణిజ్య, పారిశ్రామిక మంత్రిత్వ శాఖకు చెందిన ప్రదర్శన శాఖ 1956-57 సంవత్సరంలో 17 విదేశ వాణిజ్య ప్రదర్శనలలో పాల్గొన్నదని కూడా మంత్రి తన సమాధానంలో వివరించారు.

సరఫ్‌ఖాన్ ఆస్తుల విక్రయం

సాహెబ్ జాదాల సంఘ ఆక్షేపణ

హైదరాబాద్, ఆగస్టు 3

ఆసఫ్ జాహీ వంశస్థుల సంఘమగు మజ్లిస్ సాహెబ్ జాదగానే నిజాం సరఫ్‌ఖాన్ ఆస్తులనన్నింటిని అమ్మివేస్తున్నందుకు తమ ఆక్షేపణను కేంద్ర హోం మంత్రాంగానికి ఒక పిటిషన్ ద్వారా తెలుపుకొన్నారు. ఈ సాహెబ్ జాదాల సంఖ్య 750 వరకు గలదు. వీరు సరఫ్‌ఖాన్ యొక్క స్థిర చరాస్తులన్నీ వంశపారంపర్యమైనవనీ, వీటిపై నిజాంకుమాత్రమేకాక ఈ వంశీకులందరికి అనుభవించే హక్కు కలదు. అందువల్ల నిజాం వీటిని అమ్మి ఇతరులకు వీనిని అనుభవించే హక్కు లేకుండా చేయుట కూడనిది.

వీరి సంఘ కార్యదర్శి మీర్ ఫెరోజ్ అలీఖాన్ న్యాయ స్థానం ద్వారా తమ హక్కులపరిరక్షించుకొనుటకు సంఘం పూనుకొన్నదని ఇందుకుగాను ముందుగా కేంద్ర ప్రభుత్వ అనుమతి కోరి పిటిషన్ పెట్టుకొనవైనదని పత్రికా ప్రతినిధులకు సూచించారు.

నిజాంకు అతని సలహాదారులుఉన్న ఆస్తినంతాఅమ్ముకొని నగదు చేసుకొన వలసినదిగా సలహా ఇచ్చారు. సాహెబ్ జాదాలకు సరఫ్‌ఖాన్ ఆదాయం నుండి ప్రస్తుతం స్టైపెండ్‌లు లభిస్తున్నవి. ఈ ఆస్తి పూర్తిగా విక్రయింపబడిన తర్వాత ఇక వీరికి స్టైపెండ్‌లు లభించే అవకాశం ఉండదు.

మిస్ హేమలతా దీన్‌దయాళ్

హైదరాబాద్, ఆగస్టు 3

ఉస్మానియా విశ్వవిద్యాలయ మహిళా కళాశాల గ్రాజుయేట్ మిస్ హేమలతా దీన్‌దయాళ్ ఫారిన్ స్కాలర్ షిప్ కమిటీ, అసోసియేటెడ్ స్టూడెంట్స్ ఆఫ్ స్టాన్‌ఫోర్డు యూనివర్సిటీ, కాలిఫోర్నియా (యు. ఎస్. ఎ.) వారు స్కాలర్ షిప్‌ను బహూకరించారు. మిస్ దయాళ్ సెప్టెంబర్ మొదటి వారంలో అమెరికా వెళ్ళుచున్నది.

కేంద్ర గిడ్డంగులు

మైసూరు, కేరళ రాష్ట్రాలలో

న్యూఢిల్లీ, ఆగస్టు 3

మైసూరు, కేరళ రాష్ట్రాలలో ద్వితీయ పంచవర్ష ప్రణాళికా కాలంలో ఏడు కేంద్ర గిడ్డంగులు నిర్మించబడతాయి. ఇవి మైసూరు రాష్ట్రంలో దేవనాగిరి, హుబ్లీ, రాయచూర్, బెంగుళూరులలోనూ, కేరళ రాష్ట్రంలో కొచ్చిన్, అలెప్పీ కోజికోడ్‌లలో నెలకొల్పబడతాయి.

ఇక్కడ జరిగిన కేంద్ర గిడ్డంగి సంస్థ డైరెక్టర్లబోర్డు సమావేశంలో యీ నిర్ణయం చేయబడింది. ఈసంస్థకు ఉపాధ్యక్షుడూ, కేంద్ర ఆహార, వ్యవసాయ మంత్రిత్వశాఖ, సంయుక్త కార్యదర్శి అయిన శ్రీ కృష్ణన్ చందా యీ సమావేశానికి అధ్యక్షత వహించారు.

ద్వితీయ ప్రణాళికా కాలంలో దేశంలో 100 కేంద్ర గిడ్డంగులను నిర్మించ తలపెట్టబడింది. వాటిలో 22 గిడ్డంగులు 1957-58లో నిర్మించబడతాయి.

ఈ సంస్థ డైరెక్టర్లబోర్డు తరువాతి సమావేశం ఇక్కడ 1957 సెప్టెంబరు 2వ తేదీన జరుగుతుంది.

చక్కెర పరిశ్రమ

అభివృద్ధి పథకాలు

శ్రీ టి. సి. పూరీ ప్రసంగం

న్యూఢిల్లీ, ఆగస్టు 3

1956-57 మహసూలులో దేశంలో మొత్తం 20.4 లక్షల టన్నుల పంచదార ఉత్పత్తి అయిందనీ, వర్తమాన మహసూలులో కొత్తగా 14పంచదార ఫ్యాక్టరీలు ఉత్పత్తి ప్రారంభించ వలసి ఉన్నా, అయిదు ఫ్యాక్టరీలు మాత్రమే పని ప్రారంభించాయని చక్కెర పారిశ్రామికాభివృద్ధి సంస్థ అధ్యక్షుడు, శ్రీ టి. సి. పూరీ యిక్కడ తెలిపారు.

ఈ సంస్థ ఏడవ సమావేశాన్ని ప్రారంభిస్తూ భారతదేశం ఇంతవరకూ 1 లక్ష 66 వేల టన్నుల పంచదారను ఎగుమతి చేసిందని, యీ ఎగుమతి వ్యాపారాన్ని క్రమంగా అభివృద్ధి చేసుకోవలసి ఉన్నదనీ, శ్రీ పూరీ ఉద్బోధించారు.

ఎగుమతి సరకులు

రు. 5 కోట్లతో భీమాసంస్థ

న్యూఢిల్లీ, ఆగస్టు 3

ఎగుమతి వ్యాపారంలో సరకులకు పంపబడించగల ప్రమాదాలకు రక్షణ ఇవ్వడానికిగానూ, ఈ విధంగా దేశంలో ఎగుమతి వ్యాపారస్థులకు ప్రోత్సాహం యివ్వడానికిగానూ భారతప్రభుత్వం, ఒక భీమా సంస్థను స్థాపించిందని, వాణిజ్య పరిశ్రమల మంత్రిత్వశాఖ ప్రకటించింది. ముఖ్య కార్యాలయం బొంబాయిలో ఉంటుంది.

ఈ సంస్థకు అనుమతించిన మూలధనం రు. 5 కోట్లూ భారతప్రభుత్వమే యిస్తుంది. ప్రారంభంలో, చెల్లించిన మూలధనం రెండున్నర కోట్ల రూపాయలుంటుంది.

వృత్తులలో శిక్షణకు జాతీయ సంఘం

ప్రథమ సమావేశం

న్యూఢిల్లీ, ఆగస్టు 3

వృత్తులలో శిక్షణకు నెలకొల్పిన జాతీయ సంఘానికి మంగళవారం నాడు న్యూఢిల్లీలో ప్రధాని, ప్రారంభోత్సవం జరిపారు. వృత్తిపని వారికి శిక్షణ ఇచ్చేందుకు, పరీక్షలు నిర్వహించేందుకూ, రాష్ట్ర ప్రభుత్వాలుప్రత్యేక సంఘాలు నెలకొల్పాలని ఈ జాతీయ సంఘ సమావేశంలో నిర్ణయించారు. ఈ రాష్ట్ర సంఘాలన్నీ, జాతీయ సంఘంతోకలిసి పనిచేస్తాయి. దీనివల్ల దేశం అంతటా, శిక్షణలో ఒకే ప్రమాణం నెలకొల్పడానికి అవకాశంకలుగుతుంది. శిక్షణ పొందిన వారికి జాతీయ యోగ్యతా పత్రాలు ఇస్తారు.

శిక్షణా కేంద్రాలలో, శిక్షణకే ప్రాధాన్యం ఇచ్చినా, శిక్షణా కాలంలో విద్యార్థులచేత కొన్ని సరకులు కూడా తయారు చేయిస్తారు. ఎటొచ్చీకూడా తయారు ఈ ఉత్పత్తి కార్యక్రమం శిక్షణ కార్యక్రమానికి ఏ విధంగానూ అడ్డు తగులకుండా చూసుకుంటారు.

ఈ శిక్షణతోపాటు విద్యాసౌకర్యాలు కలిగించే కార్యక్రమం కూడా సమన్వయించి నిర్వహించాలన్న విద్యా మంత్రిత్వశాఖ పథకాన్ని పరిశీలించేందుకుగాను ఒక సంఘాన్ని నియమించారు.

ఈ సంఘ సమావేశానికి కార్మిక, ఉపాధికల్పనాశాఖ మంత్రి శ్రీగుల్జారీలాల్ నందా అధ్యక్షత వహించారు. ఈ సంఘంలో 54 గురు సభ్యులుంటారు. ఈ సమావేశానికి కేంద్ర కార్మికశాఖ ఉపమంత్రి శ్రీ ఆబిద్ అలీ, మధ్యప్రదేశ్ కార్మిక మంత్రి శ్రీ వి. వి. ద్రావిడ్, మైసూరు కార్మిక మంత్రి శ్రీ వైకుంఠబలిగా, కేంద్ర సాంఘిక సంక్షేమసంస్థ అధ్యక్షురాలు శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్ హాజరయ్యారు.

దేశంలో మోటారు కార్ల ఉత్పత్తి

న్యూఢిల్లీ, ఆగస్టు 3

న్యూఢిల్లీలో వాణిజ్య పరిశ్రమల మంత్రిత్వశాఖ ఏర్పాటు చేసిన మోటారుకారు ఉత్పత్తిదారుల ప్రతినిధుల సమావేశంలో, దేశంలో జరుగుతూన్న మోటారు కార్లు, ట్రక్కుల తయారీ పురోగమనాన్ని సమీక్షించారు. ప్రత్యేక కార్యదర్శి శ్రీ ఎల్. కె. జా అధ్యక్షత వహించారు.

ఉత్పత్తిదారుల ప్రతినిధులు, వారు తయారుచేసే వివిధ రకాల కార్లు ట్రక్కుల విడిభాగాలను గురించి, వివరించారు. అచిరకాలంలోనే, మోటారు కార్ల భాగాలన్నీ పూర్తిగా మనదేశంలోనే తయారు చేయడానికి వీలుంటుందని చెప్పారు.

ఈ పరిశ్రమ అభివృద్ధి చేయడానికి నిర్వహించవలసిన కార్యక్రమాన్ని గురించి చర్చించారు. విదేశ మారక ద్రవ్య పరిస్థితి దృష్ట్యా దిగుమతి చేసుకోడానికి ఏయే సరకులకు ప్రాధాన్యం ఇవ్వాలి అన్న విషయం పరిశీలించారు.

మోటారు కారు పరిశ్రమకు ఒక ప్రతినిధి సంఘం ఏర్పాటు చెయ్యాలని సూత్రప్రాయంగా అంగీకరించారు.

మొన్న ఏప్రిల్‌లో వాణిజ్య పరిశ్రమల మంత్రిత్వశాఖ ఏర్పాటుచేసిన సమావేశంలో మోటారు కార్ల పరిశ్రమ ఒక సంయుక్త సంఘాన్ని నెలకొల్పుతే, దేశంలో ఈ పరిశ్రమ అభివృద్ధి విషయమై ప్రభుత్వం ఆ సంఘముతో తరుచు సంప్రతింపులు జరపడానికి వీలుంటుందని సూచించబడింది. ఇలాటి సంఘం, ఒకటి, త్వరలో ప్రారంభిస్తారని ఈ వాళ ప్రకటించారు.

భారతీయ ఉక్కు ఫ్యాక్టరీలు

ఇంజనీర్లకు విదేశాలలో శిక్షణ

న్యూఢిల్లీ, ఆగస్టు 3

అమెరికాలోని ఉక్కు ఫ్యాక్టరీలలో శిక్షణ పొందడానికి 1957 లో, వెళ్ళనున్న 200 మంది భారతీయ ఇంజినీర్లలోను తొలి జట్టు 59 మంది జులై 30 న బయలుదేరి వెళ్లారు. అమెరికాలో శిక్షణ పొందనున్న భారతీయ ఇంజినీర్ల సంఖ్య 1000.

పాలం విమానాశ్రయంవద్ద కేంద్ర ఉక్కు, గనులు, ఇంధన శాఖల మంత్రి సర్దార్ స్వరణ్ సింగ్, శ్రీ భూతలింగం, ఐ. సి. ఎస్ [illegible] ఉద్యోగులు మారికి వీడ్కోలు [illegible] యిచ్చారు.

1957 ఆగస్టు ఒకటవ తేదీన 60 మంది భారతీయ ఇంజనీర్ల మరొక జట్టు అమెరికాకు బయలుదేరినది.

రూర్కేలా, భిలాయ్, దుర్గాపూర్ లలో గల మూడు ఉక్కు ఫ్యాక్టరీల నిర్వహణకు 2 వేల మంది ఇంజనీర్లకు శిక్షణ యివ్వడానికి భారత ప్రభుత్వం తలపెట్టింది, ఈ విషయంలో భారతదేశానికి అంతర్జాతీయ సహకారం లభించింది.

ఉక్కు ఫ్యాక్టరీలలో వెయ్యిమంది ఇంజనీర్లకు శిక్షణ యివ్వడానికి అమెరికా అంగీకరించింది. ఆరు వందల మంది ఉక్కు ఇంజనీర్లకు శిక్షణ యివ్వడానికి రష్యా అంగీకరించింది. బ్రిటిషు ప్రభుత్వం కొలంబో పథకం క్రింద 300 మంది ఇంజనీర్లకు శిక్షణ యివ్వడానికి అంగీకరించింది.

పశ్చిమ జర్మనీ మరో 50 మందికి, కెనడా 14 మందికి, ఆస్ట్రేలియా 12 మందికి శిక్షణ యివ్వడానికి అంగీకరించాయి, రష్యాలో 135 మంది ఉక్కు ఇంజనీర్లు యిదివరకే శిక్షణ పొందుతున్నారు.

చిన్నతరహా పరిశ్రమల అభివృద్ధి

19 లక్షల రూపాయలకు పైగా కేంద్ర సహాయం

న్యూఢిల్లీ, ఆగస్టు 3

చిన్నతరహా పరిశ్రమల అభివృద్ధికి గాను భారత ప్రభుత్వం బీహారుపశ్చిమ బెంగాలు, త్రిపురా రాష్ట్రాలకు 19 లక్షల 30 వేల రూపాయలకు పైగా ఆర్థిక సహాయం చేసింది.

ఈ అభివృద్ధి పథకాల నిర్వహణకు గాను బీహారు రాష్ట్రానికి 9 లక్షల 80 వేల రూపాయలు మొత్తాన్ని ఋణంగానూ, 75 వేల రూపాయలు గ్రాంటుగానూ, పశ్చిమ బెంగాలు రాష్ట్రానికి 6 లక్షల 40 వేల రూపాయలు ఋణంగానూ, 22 వేల రూపాయలు గ్రాంటుగానూ మంజూరు చేయబడింది. ఈ పథకాల నిర్వహణ నిమిత్తం 2 లక్షల 16వేల రూపాయల మొత్తాన్ని వెచ్చించేందుకు త్రిపురా ప్రభుత్వానికి అనుమతి యివ్వబడింది.

సనత్‌నగర్‌లోని రిక్రియేషన్ క్లబ్‌లో

4వ తేదీ ఉదయం 9 గంటలకు విద్యామంత్రి ఎస్. బి-పి. పట్టాభి రామారావుగారు శ్రీనివాస సంచార సంస్కృత విద్యాలయమునకు ప్రారంభోత్సవం చేస్తారు.

రేడియో

హైదరాబాద్

411.0 మీటర్లు (730 కిలోసైకిళ్ళు)

5 ఆగస్టు సోమవారం

ఉ॥ 6-50 సుప్రభాత్ (భ), కార్యక్రమ వివరణ 7-00 తె-వా, 7-15 తె. నటరాజన్ 7-45 కన్నడమున వార్తలు, 8-00 ఆం. వా, 8-15 హిం. వా, 8-30 క్వర్వన్ హుస్సేన్: రాగ్ దేశ్-9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 సుగమ్ సంగీత్ (ఎ.భ), 12-50 మ. వా, 1-00 సితార్ (భ), 1-10 శాస్త్రీయసంగీతము (భ), 1-50 తె. వా, 2-00 వయొలిన్ (భ), 2-10 ఉన్నత పాఠశాల విద్యార్థులకు 2-40 సరోద్ (భ), 2-50 ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు 3-20 ప్రసార సమాప్తి.

3-45 పాఠశాలలకు (ఉర్దూ) 4-15 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 మహమూద్ బేగ్: ఘజల్, గీత్ 5-45 కర్ణాటక సంగీత పాఠం 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామసీమ విశేషాలేమిటి? ప్రబోధగేయం కుటీర పరిశ్రమలు: చేనేత వస్త్రముల విశిష్టత ప్రసంగము గీతావళి (భ), రైతులు రసాయనికపు బెరువులను వాడేటట్లు చేయడం ఎలాగ ప్రసంగము 7-00 తె. వా, 7-15 గ్రామసీమ బల్లకట్టు రూపకము 7-30 మనప్రాచీనవిజ్ఞాన సంపద: వైద్యశాస్త్రప్రసంగము వి. రామానుస్వామి 7-45 విజయమూరివరదరాజ అయ్యంగార్ 8-45 వి. ఆనంద మోహన్: గీతావళి 9-00 ఆం. వా, 9-15 ఉ. వా, 9-30 మహమూద్ బేగ్: గీత్, ఘజల్ 9-45 శంకర జాయి: రాగ్ భాగేశ్రీ 10-30 ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీటర్లు (840 కిలోసైకిళ్ళు)

ఉ॥ 6-30 శుభోదయం(ఎ-భ),6-35 ప్రసార విశేషాలు 6-40 భక్తిరంజని: (ఎ-భ), 7-00 తె-వా, 7-15 తె నటరాజన్ (హైదరాబాద్ నుండి రిలే), 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా, 8-15హిం-వా, 8-30ప్రసారసమాప్తి.

మ॥ 12-30 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు, 1-00 శాస్త్రీయసంగీతం 1-30 సుగమసంగీతం (భ), 1-40 [illegible] వా, 1-50 తె-వా, 2-00 వీణ: [illegible] 2-10 ఉన్నత [illegible] విద్యార్థులకు, 2-40 వీణ: విద్వాంసుడు, 2-50 ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు. 3-20 ప్రసారసమాప్తి.

సా॥ 5-30 గాత్రసంగీతం, 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము విశేషాలేమిటి? నాగలి కట్టే రైతుకు ప్రబోధగేయం, కుటీర పరిశ్రమలు: చేనేతవస్త్రాల విశిష్టత ప్రసంగము, గీతావళి (భ); రైతులు రసాయనికపు బెరువులను వాడేటట్లు చేయడముఎలాగ ప్రసంగము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, బల్లకట్టు రూపకము, 7-30 మనప్రాచీనవిజ్ఞాన సంపద: వైద్యశాస్త్రం ప్రసంగము (హైదరాబాద్ నుండి రిలే) 7-45 సుగమ్ సంగీత్ (ఎ-భ), 8-00 గాత్రసంగీతం 8-30 సంగీత సంధిక సంపాదకీయము నిరవు పసంగము, నే నెరిగిన సంగీత విద్వాంసులు ప్రసంగము, ఎన్నగ మనసుకు-భజనావళి, 9-00 ఆం-వా, 9-15 హంపి శిల్పవిన్యాసం (ఆంగ్ల ప్రసంగం), 9-30 నాట్యవేదము: రూపక రచనా నియమాదికము ప్రసంగము, జమ్మలమడక మాధవరామశర్మ, 9-45 బుద్ధచరిత్రం కథా కాలక్షేపము పాతూరి మధుసూదన రావు, 10-30 ప్రసారసమాప్తి

గ్రామ పంచాయతీల ఉద్యోగుల వేతనాలు

క్రమపరచుటకు కేరళ ప్రభుత్వంచే కమిటీ నియామకం

త్రివేంద్రమ్, ఆగస్టు 3

పంచాయతీల ఉద్యోగుల క్రమపరచే ఉద్దేశంతో స్థానిక సంస్థల డైరెక్టరు అధ్యక్షుడుగా ఒక కమిటీని నియమించినది. ఈ కమిటీ ఈ సందర్భంలో శాసనం చేయుటకై తగు సూచనల చేయగలదు:

కమిటీ కన్వీనర్‌గా లోకల్ ఫండ్ అకౌంట్ల ఎగ్జామినర్ ఉంటాడు. పంచాయతీలకు సంబంధించిన ఆరుగురు ఉద్యోగులు దీని సభ్యులుగా నియమింప బడినారు.

హైదరాబాదు మునిసిపల్ కాంగ్రెసు పార్టీ

హైదరాబాద్, ఆగస్టు 3

హైదరాబాద్ కాంగ్రెసు మునిసిపల్ పార్టీ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశం పార్టీ కార్యాలయంలో 5వఆగస్టు సాయంత్రం 5 గంటలకు జరుగుతుంది. ఇదేచోట ఆగస్టు 6న సాయంత్రం 6 గంటలకు మునిసిపల్ కాంగ్రెసుపార్టీ సమావేశం జరుగగలదు.

ఆసక్తివ్యాపారస్థులు

గుబ్బా బుచ్చయ్యగారి

వెంకటేశం కమీషన్ ఏజంటు

టెలిఫోన్ నెం. 4941

(కర్దారు రేట్లు)

హైదరాబాదు, ఆగస్టు 3

120 శేర్ల పట్టా ఒక్కంటికి.

దొడ్డుబియ్యం	54-0-0	57-0-0
నెంబర్లు కొ॥	58-0-0	62-8-0
సాంబర్లు కొ॥	66-0-0	70-0-0
నూకలు	40-0-0	43-0-0
పరంగల్ సాం॥కొ॥	70-0-0	73-0-0
కందులు పెద్దవి	44-0-0	46-0-0
కందులుచిన్నవి	42-8-0	43-0-0
మినుములు		
సెనగలు	43-0-0	44-0-0
బెల్లం	36-0-0	45-0-0
తెల్లజొన్నలు	49-0-0	52-8-0
పచ్చజొన్నలు	46-8-0	47-0-0
మిరపకాయలు	110-0-0	150-0-0
పసుపు		
వుల్లిగడ్డ కొ॥	34-0-0	36-0-0
చింతపండు కొ॥	23-0-0	40-0-0
తెల్లనువ్వులు	110-0-0	120-0-0
బోధన్ శక్కర (సం॥కి)		106-12-0
పెద్దకందిపప్పు		65-0-0
చిన్నకందిపప్పు	59-0-0	62-0-0
సెనగపప్పు		55-0-0
పెసరపప్పు		67-0-0
మినుపపప్పు	90-0-0	92-0-0
లంకపిండి	53-0-0	54-0-0
12 శేర్ల మణుగు		
అల్లం	1-8-0	1-12-0
యెల్లిగడ్డ	4-0-0	7-0-0
పల్కునూనె		17-4-0
ఆలుగడ్డ	5-0-0	5-6-0
40 శేర్ల మణుగు		
నెయ్యి	120-0-0	145-0-0

ఈ ప్రకారము యీరోజు అయిన ధరలు వ్రాయించినాము. గిట్టిన సరుకులు పంపవచ్చును తెప్పించుకోవచ్చును.

వెండి, బంగారు ధరలు

సముద్రాల రాఘవులుగారి చంద్రస్యదుకాణం

సిద్దంబజార్.

హైదరాబాద్, ఆగస్టు 2

బంగారం	106-0-0
ఆభరణ్ ఛీప్‌లు	107-4-0
సవరను	71-4-0
వెండితు- 100 కి	181-0-0
వెండితు- 1 కి	1-13-3

వనమహోత్సవం

దేవరకొండ, ఆగస్టు 3

శ్రీ తహసీల్దారుగారి అధ్యక్షతన దేవరకొండ వనమహోత్సవం జరిగినది. ఇందు చాలామంది పాల్గొనిరి. గవర్నమెంటు ఆఫీసులలో ప్రజలు తమతమ యిండ్లలో చాలాచెట్లు నేసుకున్నారు. దేవరకొండ ఖిలామైదానులో కాజాచెట్లు వేసినారు. తాలూకా గ్రామాదులలోకూడ వనమహోత్సవాలుజరిపినారు. 15-8-57 స్వతంత్ర దినోత్సవ సందర్భములో ఈ సంవత్సరం ప్రత్యేకంగా ఉత్సవాలు జరపాలని 400 రూపాయలు చందా ప్రోగుచేయటానికి కమిటీ నిర్మించుకొనిరి.

4 వ మహత్తర వారం

ఉమా పిక్చర్స్ సమర్పించు

"రాజపుత్రి రహస్యం"

(తెలుగు)

తారాగణం: అంజలి, ఎస్. వరలక్ష్మి, ఎమ్. జి. రామచంద్రన్, కన్నాంబ, రేలంగి, యస్. యస్. కృష్ణన్, టి. ఎ, మధురం.

మినర్వా సికింద్రాబాదు — కమల్ హైద్రాబాదు. — మార్కండేయ వరంగల్.

నేడు 3 ఆటలు: 2-30, 6-0, 9-30 గం॥

(Trupix) ఛమిరియా రిలీజ్.

6 వ మహత్తర వారం

చందమామ వారి

* దొంగల్లో దొర *

(తెలుగు)

నటవర్గం: జమున, నాగేశ్వరరావు, గుమ్మడి, జి. వరలక్ష్మి, రేలంగి, పేలెస్ వగైరా.

దర్శకత్వం:- చంగయ్య.

సాగర్ హైద్రాబాద్, & అజంతా సికింద్రాబాద్.

నేడు 3 ఆటలు:- 2-30, 6-0 మరియు 9-30 గం॥

మరియు

రాజరాజేశ్వరి - వరంగల్.

(C ma) నవయుగ రిలీజ్.

నేటి నుండి నృత్యములు రంగులలో రూపబడును.

అంజలీ పిక్చర్స్ వారి

సువర్ణసుందరి

(తెలుగు)

తా॥ అంజలి, నాగేశ్వరరావు, రేలంగి, రాజసులోచన, ఇ. వి. సరోజ, గుమ్మడి, సి. యస్. ఆర్, బాలకృష్ణ.

24 వ వారము నడచుచున్నది.

రాజేశ్వర్ సికింద్రాబాదు.

ఆటల సమయములు: 2-30, 6-0, 9-30 గం॥

Trupix ఛమ్రియా రిలీజ్.

నేటి రాత్రి — నేటి

ఆంధ్రప్రదేశ్ కు ఒకే హిందీప్రచార సభ స్థాపన

ఆర్థికమంత్రి డాక్టర్ శ్రీ బి. గోపాలరెడ్డి అధ్యక్షతన

హైద్రాబాద్, ఆగస్టు 3

ఇటీవల స్వామీ రామానందతీర్థ అధ్యక్షతన ఆంధ్రరాష్ట్రహిందీప్రచార సంఘం హైద్రాబాద్ హిందీ ప్రచార సంఘముల సర్వసభ్య సమావేశము జరిగి పూర్తి ఆంధ్ర ప్రదేశ్‌కు ఏకైక హిందీ ప్రచారసంస్థ ఏర్పడినది. దీనికి ఏర్పడిన నూతన కార్యవర్గం ఈ విధంగా ఉన్నది: ఆర్థిక మంత్రి డా॥ బి. గోపాలరెడ్డి అధ్యక్షులు, డాక్టర్ ఎమ్. చెన్నారెడ్డి, అల్లూరి సత్యనారాయణరాజు ఎ-పి-సి-సి అధ్యక్షులు, ఉపాధ్యక్షులు టూకర్సిలాల్ కపాడియా కోశాధికారి, సభ్యులు:- కె. వి. నరసింగరావు ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి మంత్రి, డాక్టర్ జి. ఎస్. మేల్‌కోటే, స్వామీ రామానందతీర్థ, రాధాకృష్ణజోషి, హీరాలాల్ మోరియా, ఉ. రాఘవాచార్యులు, ట్రస్టీల బోర్డు:- ఎ. కాళేశ్వరరావు స్పీకర్ ఆంధ్ర ప్రదేశ్, కె. వి. రంగారెడ్డి హోం మంత్రి, కె. వెంకటస్వామి నాయుడు, రామకృష్ణ ధూత్, ఇ. లక్ష్మీనారాయణ చౌధరి.

శివరాంపల్లి గ్రామసేవా కేంద్రము

వార్షికసభ వివరాలు

హైద్రాబాద్, ఆగస్టు 3

సర్వోదయ ట్రస్టు గ్రామసేవా కేంద్రము శివరాంపల్లి యొక్క వార్షిక సభ శ్రీ ఆర్. యస్. ధోత్రే గాంధి స్మారకనిధి కార్యదర్శిగారి అధ్యక్షతన జరిగినది.

సమావేశానికి శ్రీయుతులు రఘునాథ శ్రీధర్ ధోత్రే, బంకటీలాల్ జీ బద్రుకా, టోకర్ శ్రీ లాల్ జీ కాపడియా, రామ్‌కిషన్ జీ ధూత్ (మేనేజింగ్ ట్రస్టీ), యస్. రామానంద్ గారలు హాజరయినారు.

శ్రీ రాంకిషన్ జీ ధూత్ గత సంవత్సరము యొక్క నివేదికను చదివి వినిపించినారు. దానిలోని ముఖ్యఅంశములు జపాన్ పద్ధతిన వరిపొలము, రకరకముల ఎరువులు తయారు చేయుట, కూరగాయల పళ్ళతోటలు మొదలైనవి.

భూమిని చదును చేయుట ఆదర్శ మాత్రముగా గ్రామ పరిశ్రమలపొందు పరచుట అనగా వడ్రంగి, కమ్మరి, కుమ్మరి, నూనెగానుగ, వస్త్రనేయుట, చేతి కాగితము, బూపలుఆట్టుట, మిలుపడుకుట, బట్టలుకేయుట, తేనెటీగల పరిశ్రమ, టోన్ రైస్టరు, బుర్యాదీ పాఠశాల నడుపుట, ఉచితవైద్య సహాయము సర్వోదయ గ్రంథాలయము మొదలైనవి. పై నివేదికను వినిపించిన తరువాత శ్రీధూత్ బీ క్రొత్తబడ్జెట్‌ను ప్రవేశపెట్టిరి. ఈ ప్రకారముగా పదివేల రూపాయలు క్రొత్త బడ్జెటులో సూచించిరి. దాని కేంద్రము యొక్క ఆదాయము కేవలము ఏడున్నర వేలు మాత్రమే గాన మిగిలిన రెండున్నర వేల రూపాయలఖర్చు అధిక ఉత్పాదనచేతను కేంద్రములోని కార్యకర్తల అధిక పరిశ్రమవల్లను పూర్తిచేయుటకు ప్రతిపాదించిరి

శ్రీ రామానందులు కేంద్రములో నెయుండి వివిధ గ్రామోద్యోగ పరిశ్రమలను చూచుచున్నవారిని గ్రామ విశ్వస్థ కమిటీలోతీసుకొనిరి.

ఎనిమిది సంవత్సరములైనతరువాత యీ కేంద్రము పూర్తిగా స్వావలంబి అవబట్టి ఈ కేంద్రములో జరుగుచున్న వివిధ గ్రామ పరిశ్రమలను చుట్టుప్రక్కలయున్న గ్రామములలో స్థానిక పరిస్థితులను విచారించిరి.

(1 వ పేజి తరువాయి)

ఆహార ధాన్యాల ధరలు

ప్రభుత్వము భూస్వాములపై పేక్కువ ప్రముఖ్య చూపేవిధానాన్ని అవలంబించడం వలన ఆహారధాన్యాల ధరలు పెరిగిపోయినవని అయిదేన్నారు. ఈ పెరుగుదల వలన నూటికి 90 శాతి వరకూగల చిన్న రైతులు, కార్మికులకు ఎట్టి ప్రయోజనం లేదనీ, ఐదెకరాలతరి భూమినిమించి ఉన్న మొత్తం జనాభాలోని 10 శాతి ప్రజలకే దీనివలన లాభం కలుగుతుందనీ ఆయన అభిప్రాయ పడినారు.

పరిపాలనలోని పొదుపు

పరిపాలనా నిర్వహణలో పొదుపు యొక్క ఆవశ్యకతను ఆయన వివరించారు. అయితే తక్కువ వేతనాలు వచ్చేవారిని రిక్రైంచి చేయరాదనీ వారి జీతాలను తగ్గించరాదనీ ఆయనన్నారు. మోటార్ వాహనాలమరమ్మతులు, కొనుగోలులలో పొదుపుచర్యల వలన సుమారు మూడు కోట్లవరకూ మిగలవచ్చునన్నారు. అదేవిధంగా ప్రాజక్టులు, రోడ్లు మున్నగు వాటి నిర్మాణంలో వ్యర్థపు ఖర్చును తగ్గించాలన్నారు. రోడ్లను వేయడం, మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు మున్నగువాటి పనిని పంచాయితీలకు అప్పగించి కంట్రాక్టర్ విధానాన్ని రద్దుచేయాలని ఆయనన్నారు.

గ్రామోద్యోగుల వంశపారంపర్యావచ్చే విధానాన్ని రద్దుచేసి కేరళలోఉన్న విధానాన్ని అమలు జరపాలనీ, బిల్లాబోర్డులకు ఎన్నికల్ని జరిపించడాన్ని వాయిదా వేయరాదనీ ఆయనన్నారు. విశ్వ విద్యాలయ దశలో ఇంగ్లీషు స్థానాన్ని హిందీ ఆక్రమించు కొనేవరకూ ఇంగ్లీషే బోధనా భాషగా ఉండుండనీ తెలుగు ఉపయోగించబడదనీ విద్యామంత్రి చేసినప్రకటనఅత్యంత శోచనీయం.అట్టి విధానం ప్రమాదకర ఫలితాల్ని కల్గిస్తుందని కమ్యూనిస్టుపార్టీ ప్రభుత్వానికి హెచ్చరిక చేస్తున్నది.

ఆదాయాన్ని హెచ్చించడానికి సూచనలు

ఆదాయాన్ని హెచ్చించుకోడానికి ప్రభుత్వం ధనికులపై పన్ను వేయాలనీ, వ్యవసాయ ఆదాయంపన్ను,వ్యవసాయ సంపదపై పన్ను విధించాలనీ, నిజాంకు పెద్ద జాగిర్దార్లకూ నష్టపరిహారాన్ని చెల్లించడం పది సంవత్సరాలపాటు వాయిదా వేయాలనీ రాష్ట్ర మంతటా జప్ సక్రీసు తీసివేసి జాతీయంచేయాలని, మద్యనిషేధాన్ని రద్దుచేయాలనీ, కొన్ని లాభకరమైన

[2 వ పేజి తరువాయి]

కుండా, కాలం విలువను గుర్తించకుండా కచేరీలు జరిపే గాయకులను కొన్ని కట్టుబాట్లకు లోనగునట్లుచేసి సంగీతం చుట్టూ అల్లుకున్న గజిబిజి నంతటిని క్రమేణా అంతరింపజేసే ప్రయత్నం. ఇది కొంతవరకు సాధించబడింది. ఇది హర్షణీయమైన విషయం కాని, లలిత కళలలో పాఠక దృక్పథం జాతి అభ్యుదయానికి గొడ్డలిపెట్టని పూర్తిగా గుర్తించకపోవడం దురదృష్టకరమే గాక, మానవులను బానిసలుగా మార్చే ప్రమాదం కూడాను. లలిత కళలు ప్రకృతి పరంగా పెరగాలి. కళలకు ప్రకృతేకదా పిడి(అర్థం)

మత్స్యపరిశ్రమ అభివృద్ధి

ప్రభుత్వం ఒక కమిటీని వేయగలదని వ్యవసాయమంత్రి వెల్లడి

(స్వ. వి.)

వరంగల్లు, ఆగస్టు 3

వరంగల్లు తాలూకా మత్స్య పారిశ్రామిక సహకార సంఘ ప్రథమ వార్షిక సమావేశము శ్రీ శీలం గట్టయ్యగారి అధ్యక్షతన గత ఆదివారం శ్రీరామలింగేశ్వర స్వామివారి ఆలయ ఆవరణలో జరిగింది.

దీర్ఘమైన చర్చల అనంతరం మత్స్య పారిశ్రామికుల అభివృద్ధికి గాను ఒకలక్ష రూపాయలను అప్పుగా ప్రభుత్వం ఇవ్వవలెనవి,తాలూకాలోని చెర్వులు, కుంటలు హక్కుగా చేయకుండా చేపలు పట్టుకొనుటకు మత్స్య పారిశ్రామికులకు అవకాశ మివ్వవలెనని కోరబడింది. ఇంకా బీద పారిశ్రామికుల జీవనోపాధిని పెంపొందించుటకు ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం చేయాలనీ, గ్రామాలలోగల పట్టా భూములలో యున్న బావులలో చేపలు పట్టుటకు అవకాశాన్ని కల్పించాలనీ ఒక తీర్మానం ద్వారా అభ్యర్థించారు.

ఈ మహాసభను ప్రారంభిస్తూ ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ మత్స్య శాఖల మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డిగారు "మత్స్య పరిశ్రమాభివృద్ధికి ఆధునిక పద్ధతుల అవలంబించుటకు ప్రభుత్వం గట్టిగా ఆలోచించుచున్నదని, ఏ పద్ధతులను అవలంబించితే ప్రభుత్వమునకు పారిశ్రామికులకు లాభం చేకూరగలదో సూచించుటకు జిల్లాల్లోని అధికారులు,యం.యల్.ఏ.లు పారిశ్రామికులతో కూడిన ఒక కమిటీని ప్రభుత్వం చేయనున్నద"ని తెలిపారు.

తర్వాత నీటి పారుదల మరియు విద్యుచ్ఛాఖా మంత్రి శ్రీ కె. వి. నర్సింగ్ రావుగారు మాట్లాడుతూ, బ్రిటిష్ సామ్రాజ్య వాదులు, రాజులు నశించి పోయినారనీ, ప్రజలు తమ ప్రభుత్వాన్ని నిల్పుకొన్నారు కాబట్టి వారు తమ ప్రభుత్వ బాధ్యతలను గ్రహించాలని సూచించారు. సహకార సంఘముల వలన ఒకే ఒక వ్యక్తి లాభ పడకుండా, అంతా సమష్టిగా లాభం పొందేలా అవకాశము కలుగగలదని అన్నారు. కేవలం కుల ప్రాతిపదికపై సహకార సంఘాలు నిర్మించక ఆ వృత్తిలో ఉన్న ప్రతి వారిని ఆయా సంఘాలలో సభ్యులుగా చేర్చుకోవాలని సలహా ఇచ్చారు.

ఇంకా ఈ సమావేశంలో శ్రీయుతులు టి. హయగ్రీవాచార్య, కె.సుదర్శన్ యం. యల్. ఎ. హజారి వెంకటరావు తదితరులు ఉపన్యసించిరి.

తర్వాత ఈ క్రింది కార్యవర్గము నూతన సంవత్సరమునకు ఏకగ్రీవంగా ఎన్నుకొనబడెను.

అధ్యక్షుడు: పులి అయిలయ్య, ఉపాధ్యక్షుడు: డి. యన్. స్వామి, ప్ర॥ కార్యదర్శి, జి. సత్యానంద్, సం॥ కార్యదర్శి: శీలం గట్టయ్య, కోశాధికారి, బండి కనకయ్య మరియు ఎనిమిది మంది కార్యవర్గ సభ్యులుకూడా ఎన్నుకొన బడినారు.

గాంధీవైద్యకళాశాల కార్యాలయం

హుమాయూన్ నగర్‌లో ఉన్నవైనం

హైద్రాబాద్, ఆగస్టు 3

గాంధీ వైద్యకళాశాల ప్రిన్సిపాల్ డా॥ డి వి. సుబ్బారెడ్డి ఒక ప్రకటనలో బషీర్‌బాగ్‌లోని గాంధీ వైద్య కళాశాల భవనాలు యిప్పటికే ఉపయోగానికి సిద్ధం కానందున ఆ కళాశాల సరోజినీ దేవీ ఆసుపత్రి వద్దగల ఒకభవనంలో కళాశాల కార్యాలయం, డిపార్టుమెంట్లు పనిచేస్తున్నవని పేర్కొన్నారు. జీతాల చెల్లింపు, కళాశాల పనిగంటలు తదితరవివరాలను హుమాయూన్ నగర్‌లోని కళాశాల కార్యాలయం నుండి ఉదయం 10 నుండి 4 గంటలవరకూ తెలుసుకోవచ్చును.

హైద్రాబాద్, ఆగస్టు 3

సుల్తాన్‌బజారు పోలీసులు మొన్న జూదగృహాలు, దొంగసారా కేంద్రాలపై దాడిచేసి అయిదుగురిని అరెస్టు చేశారు. ఇందు ఇరువురు జూదమాడుతుండగాను మిగతా వారు సారా (గుడంబా) అమ్ముతుండగానూ స్టుఅరెస్టు చేయబడినారు.

పరిశ్రమల్ని స్థాపించాలనీ, నెలకు రు.1000 కు మించిఅధిక వేతనముఎవ్వరికియివ్వరాదనీ ఆయన సూచించారు.

కేరళలో ఏమిచేస్తున్నారు?

"మరి మీరు సూచించిన చర్యలన్నిటినీ కేరళలోని కమ్యూనిస్టు ప్రభుత్వం అమలు జరుపుతున్నదా?" అని మా విలేఖరి ప్రశ్నించగా అదంతా కేంద్ర ప్రభుత్వం యిచ్చే సహకారంపై ఆధారపడి ఉంటుందనీ,కమ్యూనిస్టు ప్రభుత్వం కంటె కాంగ్రెసు ప్రభుత్వాలే కేంద్ర సహకారాన్ని ఎక్కువపొందే అవకాశమున్నదనీ అన్నారు.

ప్రతి పక్ష ఉపనాయకుడు శ్రీరావి నారాయణరెడ్డి కూడ విలేఖరుల సమావేశంలో పాల్గొన్నారు.

అతిత్వరలో విడుదల.

మన పురాణములు పండి రసీన ఉత్తమగాథ
ప్రతి బిడ్డ జీవితనిని పూజించును.
ప్రతి వయోవృద్ధుడు తనని సహాయము కోరును
మీ కుటుంబములకోసమే ఈ చిత్రమును చూడండి.

అశ్వరాజ్ వారి

వినాయకచవితి

(తెలుగు)

తా॥ యస్, టి. రామారావు, జమున, క్రిష్ణకుమారి, గుమ్మడి, ఆర్. నాగేశ్వరరావు.

దర్శకత్వం: సముద్రాల రాఘవాచార్య.
సంగీతము: ఘంటసాల

జంట నగరములలో
మీ అభిమాన థియేటర్ల యందు

పూర్ణా రిలీజ్

(Cima

సెంట్రల్ రైల్వే
మెడికల్ డిపార్టుమెంట్
సికింద్రాబాద్ డివిజన్.

టెండర్లు

జిల్లా మెడికల్ ఆఫీసర్ (1), సెంట్రల్ రైల్వే, లాలగూడ, వారు 1-9-57 నుండి 31-3-1960 వరకు అనగా రెండు సంవత్సరముల పదు మాసములకొరకు కాజీపేట రైల్వేకాలనీ కన్సర్ వెన్సీ కంట్రాక్టు కొరకు సీల్డుటెండర్లను 14-8-1957 తేదీ సా॥ 1-0 గంట వరకు తీసుకొనెదరు.

సెక్యూరిటి డిపాజిట్టు, కూలీల సంఖ్య తదితర వివరములు జిల్లా మెడికల్ ఆఫీసర్ కార్యాలయము లాలగూడ నుండి పొందవచ్చును. టెండరు ఫారములు 6-8-1957 నుండి దరఖాస్తుమీద పొందగలరు.

సం॥ బి.వి.పి. రెడ్డి
జిల్లా మెడికల్ ఆఫీసర్ (1)
లాలగూడ,
తే॥ 3-8-1957.

మదినదర్‌బార్ అగర్ బత్తి
బెస్ట్
అన్నిరకము బత్తీలకంటే శ్రేష్ఠమైన

8-8-57 (గురువారము) నుండి గొప్ప విడుదల.

పి. టి. ముఖరంశర్మ రచించిన మరియొక మహత్తర గాథ.

కవిత్రా ఆర్టు ప్రొడక్షన్స్ "దుష్మన్"

తా॥ దేవానంద్, ఉషాకిరణ్, రాధాక్రిష్ణ, కుమ్‌కుమ్, మాస్టర్ రోమి, మంజు. మినోనుంతాజ్
సంగీతం:- హనన్‌లాల్ ఘనశ్యామ్. దర్శకత్వం:- రాజ్ ఋషి.

ఒ[illegible]యము:

అశోక్ హాయిద్రాబాదు. | విజయ్ హాయిద్రాబాదు. విజయా రిలీజ్, | మనోహర్ సికింద్రాబాదు.

4 వ మహత్తర వారము.
నడి సముద్రములో భయంకరమైన అలలమధ్య యుద్ధపు సీనులతో తీసిన ప్రథమ ఇండియన్ చిత్రం.

పి. ఎన్. ఫిలిమ్స్ వారి "సముందర్"

తారలు: ప్రేమ్‌నాథ్, బినారాయ్, హీరాలాల్, ఉల్హాస్.
నిర్మాతకులు: ప్రేమ్‌నాథ్. సంగీతం. మదన్ మోహన్.

లిబర్టి హైద్రాబాదు. & స్టేట్ హైద్రాబాదు.
నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥
లిబర్టిలో లోకమాన్యునిజీవితపు న్యూస్ రీల్ చూపబడుచున్నది.
జాగృతి పిక్చర్స్ రిలీజ్.

9-8-57 (శుక్రవారం) గొప్ప విడుదల.

మీకు, మీ కుటుంబములకు గొప్ప వినోదకరమైన చిత్రము.

ఉజ్జ్వలమైన సెట్టింగులు, ఆహ్లాదకరమైన సంగీతము గల అద్భుత చిత్రము.

సర్‌వాని పిక్చర్స్ వారి

అక్క చెల్లెళ్లు

(తెలుగు)

-తారాగణం-

శ్రీరంజని- [illegible]- [illegible]నాథ్-
రమణారెడ్డి- [illegible].

ప్యారమౌంట్ సికింద్రాబాదు. | ??? హైద్రాబాదు. | మార్కండేయ వరంగల్.

Trupix.

ఎ. వి. యం. వారి మరియొక గొప్ప చిత్రము.

AVM PRODUCTIONS

హం పంఛి - ఏక్ - దల్కే



లాబోసు మార్పు:

ప్రభాత్ హైద్రాబాద్. | ప్యారడైజ్ సికింద్రాబాద్.

కర్నాటక్ ఫిలిమ్స్ రిలీజ్.

ఎక్కువ ప్రేక్షకులకు గొప్ప చిత్రము.
ప్రస్తుతపు క్రూర సంఘము మీద ఒక జీదవాని పోరాటపు గాథ.

కె. అమర్‌నాత్ ప్రొడక్షన్స్ వారి

బడా భాయ్

తా॥ అజిత్, అమితా, అనంత్‌కుమార్, కుమ్‌కుమ్, నాజిర్ హుసేన్, కామినికౌశల్.

సంగీతము: నౌషాద్.
దర్శకత్వం: కె అమర్‌నాత్.

త్వరలో మీ అభిమాన థియేటరులయందు.

(Trupix) ద్వారకా పిక్చర్స్ రిలీజ్.

ప్రేక్షకులు ప్రేమించువారు, వారియొక్క అద్భుత కృత్యములను మీరు ఒక సుశ్రావ్యమైన డ్రామాలో వినియుంటారు.

బి. ఆర్. ఫిలిమ్స్ వారి

నయా దౌర్

తా॥ దిలీప్‌కుమార్, వైజయంతిమాల, అజిత్, జీవన్, నాసిర్ హుస్సేన్, లీలాచిట్నీస్, జానీవాకర్, నాంద్ ఉస్మాని.

దర్శకత్వం: బి. ఆర్. ఛోప్ర.
సంగీతము: ఓ. పి. నాయర్.
లిరిక్స్: సాహిర్ లుధ్యాన్వి.

త్వరలో విడుదల.

దిల్‌షాద్ హైద్రాబాద్. | అజంతా సికింద్రాబాద్.

ఆలిండియా కార్పొరేషన్ రిలీజ్.

(Trupix)

Edited Printed and Publishedby N.Narothama Reddy MA. for th Golkonda Publications Ltd at the Golkonda Press Hyderabad.